


నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర

మంగళవారం 31-12-2024 పేజీలు 8

www.suryaa.com

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం శ్రీకాకుళం


## అర్జీల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### పీజీఆర్ఎస్ వేదికలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

### -వివిధ సమస్యలపై 236 వినతులు సమర్పించిన ప్రజలు



**విశాఖపట్నం, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:**

పీజీఆర్ఎస్ వేదికగా ప్రజలు సమర్పించే అర్జీల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. పదేపదే వచ్చే ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వాటి పరిష్కారంలో ప్రజలతో జిల్లా స్థాయి అధికారులే నేరుగా ఫోన్ ద్వారా మాట్లాడాలని సూచించారు. ఫిర్యాదుదారు సంతృప్తి చెందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. కలెక్టరేట్ మీటింగు హాలులో సోమవారం జరిగిన పీజీఆర్ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక)లో ప్రజల నుంచి కలెక్టర్ వినతులు స్వీకరించారు. వారు చెప్పిన సమస్యలను సావధానంగా విన్నారు. ఈ క్రమంలో గత వారం వచ్చిన ఫిర్యాదులు, తీసుకున్న చర్యలపై సమీక్షించిన ఆయన వివిధ అంశాలపై అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికగా వచ్చే వినతులకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి నిర్ణీత గడువులో పరిష్కరించాలని, మళ్లీమళ్లీ రీ ఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని చెప్పారు. సీఎంవో గ్రీవెన్స్ పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు. అంతర్ శాఖల మధ్య ఉన్న సమస్యల పరిష్కారానికి సమన్వయం వహించాలని త్వరితగతిన చర్యలు తీసుకోవాలని, అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. హౌస్ హెల్డ్ సర్వేలో భాగంగా ప్రభుత్వ ఉద్యోగులు కూడా స్వీయ సర్వే చేసుకోవాలని, ప్రత్యేక యాప్ ద్వారా వివరాలను పొందుపరచాలని సూచించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలో ఈ-కేవైసీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు.

**చిరునవ్వుతో స్వాగతిస్తూ.. వసతులు కల్పిస్తూ.. వినతుల స్వీకరణ**

రాష్ట్ర ప్రభుత్వ నూతన మార్గదర్శకాలు, ఆదేశాల మేరకు పీజీఆర్ఎస్ లో వినతులు సమర్పించేందుకు వచ్చిన అర్జీదారులకు కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది ప్రత్యేక వసతులు కల్పించారు. ఆలస్యం కాకుండా అధిక సంఖ్యలో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయటంతో పాటు, ప్రత్యేక

## డ్రోన్ ద్వారా నిందితులను గుర్తిస్తాం..!

### విశాఖ నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖ బ్రత బాగ్చి

**విశాఖపట్నం, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:**

డ్రోన్‌ల సాయంతో నిందితులను త్వరిత గతిన గుర్తించి బాధితులకు న్యాయం చేస్తామని నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖ బ్రత బాగ్చి అన్నారు. సోమవారం రాత్రి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ డ్రోన్ సాయంతో అనేక సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నమన్నారు. అలాగే నగరంలో రద్దీ ఎక్కువగా ప్రాంతాలపై దృష్టి పెట్టి త్వరిత గతిన ట్రాఫిక్ క్రమబద్దే కరించే పనిని చేపడతామన్నారు. నెల రోజుల్లో అవసరమైన డ్రోన్ లు వచ్చే అవకాశం ఉందన్నారు. నూతన సంవత్సరంలో శాంతి భద్రతలు మరింత పగడ్బంధీగా అమలు చేస్తామని ప్రకటించారు. నగరంలో మంచి వ్యక్తులు కారణంగానే బ్రాండింగ్ ఏర్పడుతుందని అందుకు తగ్గ ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. 272మందిపై రౌడీ షీట్ పెట్టాం అన్నారు. సైబర్ నేరాల పై 3836చైతన్య శిబిరాలు నిర్వహించినట్టు చెప్పారు. భారీ ఎత్తున గంజాయి స్వాధీనం చేసు కునీ, కోర్టు సాయంతో ఆయా వ్యాపారులు కొనుగోలు చేసిన ఆస్తు లను జప్తు చేస్తున్నామన్నారు. జైల్లో ఉన్న నేరస్తులు, బాధితులు వద్ద కు వెళ్లి అసలు ప్రోబ్లం ఏంటో తెలుసుకుని అందుకు తగ్గ ప్రయ త్నాలు చేస్తున్నామన్నారు. నిజమైన వారు జైలులో వుంటే వారిని తీసుకొచ్చి అసలు నేరస్తుల ను ఎలా అష్ట దిగ్బంధం చేయాలో చెబుతున్నమన్నారు. పోలీసు లకు బరువు తగ్గడానికి అవసర మైన చిట్కాలు సూచ చేస్తున్నామని,




భారీగా బరువు తగ్గే వారికి బహుమతులు ఇవ్వడం జరుగుతుం దన్నారు. అధిక బరువు ఉన్నవారిలో గుండె, యితర ఆరోగ్య సమ స్యలు వస్తున్నాయని అందుకే పోలీసులతో పాటు వారి కుటుంబ సభ్యులందరికీ హెల్త్ చెకప్ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. వైజాగ్ బ్రాండ్ ఇమేజ్ పెరిగేందుకు నగర వాసులంతా కృషి చేయాలని కోరారు. స్పెషల్ బ్రాంచ్ ఏడీసీపీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పీజీఆర్ఎస్ అర్జీలు పెండింగు లేకుండా చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్



అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో సమస్యల పరిష్కారం కోరకు వచ్చే అర్జీలు పెండింగు లేకుండా సకాలంలో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై ఎస్ వి కె జి ఎస్ ఎల్ సత్యనారాయణరావు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజలు అందజేసిన అర్జీల సమస్యల గూర్చి సంబంధిత జిల్లా అధికారులతో మాట్లాడి అర్జీల పరిష్కారానికి ఆదేశాలు జారీచేసారు. పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమంలో 206 అర్జీలు రాగా అందులో రెవిన్యూశాఖకు సంబంధించి 135, పంచాయతీరాజ్ 14, పోలీసుశాఖకు సంబంధించి 12, సర్వేశాఖకు సంబంధించి 7, మునిసిపల్ 6, సివిల్ సప్లయి 4, ఇతర శాఖలకు 28 చొప్పున వచ్చాయి. అధికారులు వారి శాఖలకు సంబంధించి వచ్చిన అర్జీల సత్వర పరిష్కారానికి సిబ్బందితో రోజువారీ సమీక్ష నిర్వహించుకోవాలని తెలిపారు. పి.జి.ఆర్.ఎస్. అర్జీలపై పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకూడదని, అర్జీలు రీ ఓపెన్ కాకుండా, పెండింగు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## 108 నిమిషాలలో 108 సార్లు సూర్య నమస్కారాలు

### 12 వేల మంది గిరిజన విద్యార్థుల భాగస్వామ్యం : జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్



**పాడేరు, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్**

ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్ మరియు ఏసియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సంయుక్త ఆధ్వర్యంలో ఫిబ్రవరి 8వ తేదీన 12 వేల మంది గిరిజన విద్యార్థినీ, విద్యార్థులతో 108 నిమిషాలలో 108 సార్లు సూర్య నమష్కారాలు ప్రక్రియ చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఐటిడిఏ పరిధిలో గల ఆశ్రమ గురుకుల పాఠశాలలలో ప్రణవ్ సంకల్పయోగ సమితి వ్యవస్థాపకులు శ్రీ పతంజలి శ్రీనివాస్ గారిచే నిర్వహించబడుతున్న యోగ శిక్షణ కార్యక్రమంలో భాగంగా మూడు మండలాల్లో (జిమాడుగుల, పాడేరు, హుకుంపేట) ప్రాథమిక యోగ శిక్షణ పూర్తయిన సందర్భంగా ఫిబ్రవరి 8వ తేదీన యోగ ప్రచారం, విద్యార్థుల ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. ఆ రోజు మూడు మండలాలకు సంబంధించిన 12 వేల మంది గిరిజన విద్యార్థిని విద్యార్థులతో 108 పర్యాయంల సూర్య నమస్కారాలు 108 నిమిషాలలో నిర్వహి0చడం జరుగుతుందన్నారు. అందుకు తగిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా యోగ నిరంతర నిత్యసాధనగా ప్రతి ఆశ్రమ పాఠశాలలో కొనసాగించాలని, దశలవారీగా మిగతా మండలాలలో కూడా ఈ కార్యక్రమం విస్తరి0ప జేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎల్. రజనీ, యోగా గురువు పతంజలి శ్రీనివాస్, జిమాడుగుల, పాడేరు, హుకుంపేట మండలాల వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

### పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు




## నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి

### విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



**విజయనగరం క్రైం, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్**

నూతన సంవత్సర వేడుకలను జిల్లాలో ప్రశాంతయుతంగా నిర్వహించు కోవాలని, వేడుకల పేరుతో ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా నిర్వహించు కొనేందుకు ప్రజలకు జిల్లా ఎస్పీ కొన్ని సూచనలు చేసారు. 31 రాత్రి బహిరంగ ప్రదేశాల్లో, రహదారులపై నూతన సంవత్సర వేడుకలను నిర్వహించరాదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడవరాదన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తామన్నారు. వాహనాలను అతివేగంగా నడిపినా, బైక్ రేసులు నిర్వహించినా, ట్రిపుల్ రైడింగు చేసినా వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ఆయా వాహనాలను సీజ్ చేస్తామన్నారు. డిసెంబరు 31న నూతన సంవత్సర వేడుకల పేరుతో అర్ధ రాత్రి ఒంటి గంట తరువాత ప్రజలెవ్వరూ రహదారులపై తిరగరాదన్నారు. మైనర్లుకు వారి తల్లిదండ్రులు వాహనాలను ఇవ్వవద్దన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేకంగా డ్రైవ్ చేపడతామని, ఎవరైనా మైనరు డ్రైవింగు చేసి పట్టుబడితే, వారిపైనా, వారికి వాహనాలిచ్చిన తల్లిదండ్రులు లేదా ఆయా వాహన యజమానులపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఎటువంటి అల్లర్లు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా వ్యాప్తంగా ముఖ్య కూడళ్ళలో పోలీసు బందోబస్తు, పికెట్లును ఏర్పాటు చేసామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో కేకులు కట్ చేయడం, నృత్యాలు చేయడం, బహిరంగ పార్టీలు నిర్వహించడం, డిజే/లౌడు స్పీకర్లుతో పెద్ద శబ్దం చేస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. వేడుకలో పేరుతో మందుగుండు సామగ్రిని కాల్చడం, ప్రదర్శించడం లేదా ఉపయోగించినా చర్యలు తప్పవన్నారు. బహిరంగ ప్రదేశాల్లో పెద్ద సంఖ్యలో గుమిగూడడం, వేడుకలు నిర్వహించడం, ప్రజాశాంతికి భంగం కలిగించినా చర్యలు తప్పవన్నారు. మహిళలు, యువతులను వేధించడం, ఈవ్ టీజింగుకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వం నిర్ధేశించిన సమయం వరకు మాత్రమే మద్యం విక్రయాలు జరపాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఆయా మద్యం షాపులు, బార్లపైన కూడా చర్యలు తప్పవన్నారు. హోటళ్ళు, రెస్టారెంట్లలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించేందుకు ఎటువంటి అనుమతులు లేవన్నారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. డిసెంబరు 31న రాత్రి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాత్రి పెట్రోలింగు, గస్తీని ముమ్మరం చేసామన్నారు. అంతేకాకుండా, అల్లర్లు జరగకుండా ముఖ్య కూడళ్ళలో పోలీసు పికెట్లును ఏర్పాటు చేసామన్నారు. ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యులతో ఇంటి వద్దనే జరుపుకోవాలని, పోలీసుశాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ కోరారు.

## మంగళగిరి జనసేన కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే కొణతాల



అనకాపల్లి ప్రతినిధి ,డిసెంబర్ 30 ,మేజర్ న్యూస్: జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు తమ సమస్యలను తెలిపారు. వారి నుంచి అర్జీలను మాజీ మంత్రివర్యులు అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ స్వీకరించారు.

## సంపూర్ణ వైద్యసేవలే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**నరసన్నపేట, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్**


సంపూర్ణ వైద్య సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. నరసన్నపేట పప్పుల వీధి చెందిన వసంత కుమారి బోన్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నందున ఆమెకు వైద్య సహాయం కోసం ఆర్థిక సహాయం అందించ వలసిందిగా శాసనసభ్యులు రమణమూర్తి ద్వారా ముఖ్య మంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. వసంత కుమార్‌కి మంజూరైన రూ.86, 936 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను రమణమూర్తి సోమవారం అంద జేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ పేదలందరికీ అత్యుత్తమ వైద్యం అందజేసేందుకు సీఎంఆర్ఎఫ్ కింద ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వచ్చినటువంటి చెక్కులను అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు. లబ్ధిదారురాలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు బలగ ప్రహర్ష , మాజీ ఎంపీటీసీ కింజరాపు చిన్నవాడు , వార్డు సభ్యులు బతకల సంతోషి గోపి , భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్ దారులు తమ లైఫ్ సర్టిఫికెట్లను ఆన్లైన్లో సమర్పించాలి

### జిల్లా ట్రెజరీ అధికారిని బి. ఎల్ సుభాషిని

**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 30, మేజర్ న్యూస్**

: రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు అందరూ కూడా 2025 ఫిబ్రవరి 28వ తేదీలోగా తమ లైఫ్ సర్టిఫికెట్లను ఆన్లైన్ ద్వారా సంబంధిత సబ్ ట్రెజరీలకు అందజేయాలని జిల్లా ఖజానా అధికారి బిఎల్ సుభాషిని సోమవారం ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర ప్రభుత్వంలో పనిచేసి పదవీ విరమణ పొందిన మరియు కుటుంబ పెన్షన్ పొందుతున్న ప్రతి లబ్ధిదారులు కూడా తప్పనిసరిగా తమ లైఫ్ సర్టిఫికెట్లను జనవరి ఫిబ్రవరి నెలలో సబ్ ట్రెజరీ కార్యాలయాలకు అందజేయవలసి ఉందని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవన్ ప్రమాన్ ఆన్లైన్ లో లైఫ్ సర్టిఫికెట్లను పెన్షనర్లు అప్లోడ్ చేయవలసి ఉందని



అన్నారు. తమ సమీపంలో ఉన్న మీసేవ కేంద్రాల్లో కానీ, ఆన్లైన్ సెంటర్లలో కానీ సంబంధిత సబ్ ట్రెజరీ కార్యాలయంలో కానీ జీవన్ ప్రమాణ్ యాప్ ద్వారా పెన్షనర్ యొక్క ఫోటోను ఆధార్ నెంబర్ను నమోదు చేసి ఆధార్ నెంబర్ లింక్ అయిన ఫోన్ కు వచ్చిన మెసేజ్ ను నమోదు చేసిన ఎడల జీవన్ ప్రమాణ ధ్రువ పత్రం జారీ చేయబడుతుందని ఈ విషయంలో పెన్షనర్ల అందరూ కూడా తమ లైఫ్ సర్టిఫికెట్లను ఆన్లైన్ ద్వారా తమకు పంపవచ్చని తెలిపారు. పెన్షనర్లకు జీవన్ ప్రమాణ్ దృపత్రాల జారీకి పెన్షనర్ల సంఘాలు బాధ్యత తీసుకుని నూరు శాతం పూర్తయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని తాము ఇప్పటికే వారిని కోరామని అన్నారు. పెన్షన్ పొందుతున్న ఏ ఒక్కరికైనా ఎటువంటి అనుమానాలు ఉన్న లైట్ సర్టిఫికెట్ల విషయంలో సంబంధిత సబ్ ట్రెజరీ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు ఫిబ్రవరి 28వ తేదీ లోపుగా లైవ్ సర్టిఫికెట్లను అందజేయలేని లేనిచో పెన్షనర్ల యొక్క మార్చి నెలనుండి పెన్షన్ నిలుపుదల చేయబడుతుందని అన్నారు.

# నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు : ఎస్ ఐ



చీపురుపల్లి డిసెంబర్ 30 మేజర్ న్యూస్: నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా 31 రాత్రి నిబంధనలను అతిక్రమించి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఎల్ దామోదర్ రావు స్పష్టం చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పోలీసుల తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన, ట్రిపుల్ డ్రైవింగ్ జరిపిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని దామోదర్ రావు అన్నారు. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని ఆయన సూచించారు. పట్టణంలోని ప్రధాన కూడలిలో పోలీసుల గస్తీని ఏర్పాటు చేశామన్నారు. ప్రత్యేకించి మైనర్లు వాహనాలు నడిపితే వారి పై చర్యలు తీసుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. వేడుకల సందర్భంగా బహిరంగంగా మద్యం సేవించిన వారిని కూడా అదుపులోకి తీసుకుంటామని ఎస్ఐ స్పష్టం చేశారు.

### చాంబర్ ఆఫ్ కామర్స్ ఉమ్మడి జిల్లాల కార్యదర్శిగా

# సుతాపల్లి శ్రావణ్ నియామకం



నర్సీపట్నం డిసెంబర్ 30 మేజర్ న్యూస్,,: నర్సీపట్నం కి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త సుతాపల్లి శ్రావణ్ ను విశాఖపట్నం ఉమ్మడి జిల్లాల ఏపీ ఫెడరేషన్ ఆఫ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ కు కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు వక్కలగడ్డ భాస్కరరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా చాంబర్ ఆఫ్ కామర్స్ కు కార్యదర్శిగా ఎన్నికైన సుతాపల్లి శ్రావణ్ మాట్లాడుతూ చాంబర్ ఆఫ్ కామర్స్ తరఫున రాష్ట్రంలో జరుగుతున్న వ్యాపార లావాదేవీలు గురించి పరిస్థితుల గురించి ప్రభుత్వానికి వివరించడా నికి అవకాశం ఏర్పడిందని. తెలిపారు. విజయవాడలో రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు ఈ అవకాశం కల్పించారని వారికి అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. వర్తకులకు ఎటువంటి అవసరం ఉన్న పూర్తిస్థాయి సహకారాలు అందిస్తానని వర్తకులు తరఫున నిలబడతానని ఆయన హామీ ఇచ్చారు.

# బంటుపల్లి కల్లాలులో జాతీయ తనిఖీ గ్రామ సభ



ఆనందపురం డిసెంబర్ 30 మేజర్ న్యూస్ :అనందపురం మండలం బంటుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో సోమవారం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లో భాగంగా సామాజిక గ్రామ తనిఖీ నిర్వహించారు. ఉపాధి హామీ పథకం అధికారి ఎస్ ఆర్ పి నాగరాజు అధ్వర్యంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా జరుగుతున్న పనులపై సమీక్ష సమావేశం అలాగే పనిలో నాణ్యత, పనికి నగదు లావాదేవీలు అందుతున్నాయా లేదా అనే అంశాలపై ఉపాధి కూలీలతో చర్చించారు. 2022-2024 సంవత్సరానికి గాను సోషల్ ఆడిట్ చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక కార్యదర్శి షేక్ షమ్ము, నాయకులు కోన శ్రీనివాసరావు, చందక అప్పలరాజు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## ఇఫ్కో గాజువాక శాఖ కార్యాలయం ప్రారంభం

గాజువాక, మేజర్ న్యూస్: సమగ్ర రైతు సహకార సంస్థ ( ఇఫ్కో)గాజువాక శాఖ కార్యాలయం సోమవారం నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టి. డి. పి. అధ్యక్షులు,గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాస్ ప్రారంభించారు.ముఖ్య అతిథి గా హాజరైన పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ ఇఫ్కో సంస్థ రాష్ట్రము లో రైతులకు, మహిళలకు అనేక విధాలుగా సహకరిస్తుందని, మహిళాభివృది కి ఎంతో కృషి చేస్తుందని తెలియజేశారు. సంస్థ యొక్క సేవలను వినియోగించుకొని రైతులు, మహిళలు లబ్ది పొందాలని తెలియజేశారు. సంస్థ సిబ్బంది ని అభినందించారు. అనంతరం ఇఫ్కో నూతన సంవత్సర డైరీ ని ఆవిష్కరించారు. 300మంది స్వయం అభివృద్ధి సంఘ సభ్యులకు నిత్యావసర కిట్స్ ను పంపిణి చేసేరు. ఈ కార్యక్రమంలో ఇఫ్కో రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ విశాఖపట్నం లో ఇప్పటికి 20 వేల మహిళలకు మైక్రో లెండింగ్ ద్వారా నిత్యావసర కిట్స్ ని పంపిణి చేసామని సమీప భవిష్యత్ లో విశాఖపట్నం లో 2లక్షల మంది మహిళలకు ఆహార భద్రత, ఆరోగ్య భద్రత, ఆర్థిక భద్రత కల్పిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 71,87 వార్డ్ కార్పొరేటర్లు రాజనా రామారావు, బోండా జగన్, 70,71,87 వార్డ్స్ టి. డి. పి. ఇంచార్జ్, అధ్యక్షులు, ఇఫ్కో విశాఖపట్నం,అనకాపల్లి, శ్రీకాకుళం విజయనగరం, డిస్టిక్ ప్రాజెక్ట్ అధికారులు, డి. వి. యం. లు సునీత, దీప,ఇఫ్కో సిబ్బంది,మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ ఉండాలి

## జిల్లా ప్రోగ్రాం అధికారి



పార్వతీపురం రూరల్ డిసెంబర్ 30 ( మేజర్ న్యూస్): క్షేత్రస్థాయి ఆరోగ్య పర్యవేక్షణ నిరంతరం ఉండాలని వైద్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు అన్నారు. సోమవారం అయినా మండలంలోని ములగ,కవిటిభద్ర గ్రామాలను సందర్శించారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఆరోగ్య సర్వేలు ఏ మేర పూర్తి చేసారని వైద్య సిబ్బందిని ఆరా తీసి సంబంధిత రికార్డులను తనికీ చేశారు.ములగ ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు అందుతున్న తీరును ఆరోగ్య కార్య క్రమాల అమలుపై పరిశీలించారు. ఈ సంజీవని వైద్య సేవలు ఏ మేరకు నిర్వహిస్తున్నారో అంతర్జాలములో పరిశీలించి తగు సూచనలు చేశారు. రోగుల ఆరోగ్య తనిఖీల రికార్డులు పరిశీలించి ప్రతీ రోజూ ఎంతమందికి వైద్య పరీక్షలు చేపడుతున్నారు ఆ వివరాలు చేశారు.అనారోగ్య సమస్యలను స్పష్టంగా నమోదు చేయాలని ఆదేశించారు.కేంద్రములోని మందుల లభ్యత,వాటి కాలపరిమితి పరిశీలించారు.మందుల వినియోగం స్టాక్ వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు.ఎనిమియా యాక్షన్ కమిటీ లో మెంబెర్స్ ఏవిధమైన భాధ్యత వహిస్తున్నారు, కార్యాచరణ గురించి అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ బాలింతలు,కిషోర బాలికల రక్త హీనతపై మరింత శ్రద్ధ కనబర్చాలని ఆదేశించారు. అనంతరం డాక్టర్ జగన్మోహన్ కవిటిభద్ర కెజిబివీ హాస్టల్ లో ప్రిన్సిపాల్,వైద్య సిబ్బంది తో సమీక్షించి విద్యార్థుల ఆరోగ్య స్థితి, స్క్రీనింగ్ వివరాలు రికార్డులో పరిశీలించారు.హీమోగ్లోబిన్ శాతం కొంత తక్కువగా గుర్తించిన విద్యార్థులతో మాట్లాడి ప్రతీ రోజూ ఐరన్ మాత్రలు వెయిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.సిక్ రిజిస్టర్ తనిఖీ చేశారు

# వినికిడి లోపం రోగుల ప్రత్యేక శిబిరానికి విశేష స్పందన

**సంక్రాంతి వరకు ఉచిత శిబిరం పొడిగింపు - జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రశాంతి**






నర్సీపట్నం, డిసెంబర్ 30, మేజర్న్యూస్ : వినికిడి లోపంతో బాధపడుతున్న రోగులను దృష్టిలో పెట్టుకొని వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించే ప్రత్యేక వైద్య శిబిరాన్ని నర్సీపట్నంలో సోమవారం నిర్వహించారు. వినికిడి యంత్రాలు అవసరమైన వారికి దీన దయాళ్ శ్రవణ్ ఫౌండేషన్ సహకారంతో వినికిడి పరికరాలు ఉచితంగా అందించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ శిబిరాన్ని జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రశాంతితో కలిసి నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుధా శారద ప్రారంభించారు. కమిషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, మరియు స్టేట్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆదేశాలతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, మరియు జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉచిత పరీక్ష కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. 520 మంది వినికిడి లోపంతో బాధపడే రోగులు ఈ శిబిరానికి హాజరయ్యారు. ఉదయం 8 గంటల నుండే రోగులు టోకెన్ల కోసం బారులు తీరారు. విశాఖ, అనకాపల్లి, నర్సీపట్నం వైద్యులు రోగులను పరీక్షించారు. రోగుల తాకిడి అధికంగా ఉండడంతో 120 మందికి మాత్రమే ఉచిత పరీక్షలు నిర్వహించి మిగిలిన రోగులకు రోజుకు 40 మంది చొప్పున తిరిగి పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రశాంతి తెలిపారు. ఈ ఉచిత శిబిరం సంక్రాంతి వరకు కొనసాగుతుందని అధికారుల నుండి అనుమతి తీసుకున్నామని ఆమె వెల్లడించారు. సోమవారం ఉచిత పరీక్షలు ఉచిత వినికటి పరికరాలు. మందులు అందజేశామని తెలిపారు . వైద్య శిబిరంల 120 మంది రోగులను పరీక్షించి వినికిడి లోపం ఉన్న 40 మందికి దీన దయాల్ శ్రవణ్ ఫౌండేషన్ ద్వారా వినికిడి యంత్రాలు అందజేస్తామని ఆమె తెలిపారు. వారి సహకారంతో రానున్న రోజుల్లో మరింత మందికి వినికిడి యంత్రాలు అందజేయనున్నామన్నారు. ఇంత భారీ ఎత్తున స్పందన లభిస్తుందని ఊహించలేదని, స్పందన ఎక్కువగా ఉండడంతో పై అధికారులతో మాట్లాడి సంక్రాంతి వరకు ఉచిత పరీక్షలు కొనసాగించడానికి నిర్ణయించామన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన అందరికీ డాక్టర్ ప్రశాంతి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసన్న, డాక్టర్ కనకలక్ష్మి, డాక్టర్ క్రాంతి, డాక్టర్ పృద్వి, డాక్టర్ కీర్తి, డాక్టర్ ధనుంజయ , డాక్టర్ ప్రసన్న, డాక్టర్ మస్తాన్ వల్లి తదితరులు పాల్గొన్నారు.

# కొత్త సంవత్సర వేడుకల ఖర్చు పేద విద్యార్థులకు కోసం వెచ్చించండి : ఎంఎల్ఏ



చీపురుపల్లి డిసెంబర్ 30 మేజర్ న్యూస్: కొత్త సంవత్సర వేడుకలకు చేసే ఖర్చులను పేద విద్యార్థుల కోసం వెచ్చించాలని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకటరావు పిలుపునిచ్చారు. నూతన సంవత్సర వేడుకలను సంప్రదాయబద్ధంగా నిర్వహించు కోవాలని సూచించారు. నియోజకవర్గంలో జరగబోయే నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా తనను కలిసేందుకు, శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే అభిమానులు, ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పూల బొకేలు, గజమాలలు, పూల దండలు, దుశ్శాలువలు తీసుకురావద్దని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు, కూటమి నాయకులకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు ఆయన ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. గరివిడి కె ఏ ఆర్ కల్యాణ మండపం నందు బుధవారం ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 1:30 వరకు అందుబాటులో వుంటున్నట్టు తెలిపారు. నిండు మనస్సుతో, అభిమానంతో శుభాకాంక్షలు చాలు అని కళా వెంకటరావు పేర్కొన్నారు.బొకేలు, పూల మాలలు, దుశ్శాలువలు తెచ్చే వారు అదే ఖర్చుతో చదువుకునే పేద విద్యార్థులకు ఉపయోగపడే విధంగా పుస్తకాలు, పెన్నులు అందించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# కష్టాన్ని ప్రజలు గుర్తించలేదు అన్న బాధ 2024 లో వెంటాడింది

## మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ



రావికమతం డిసెంబర్ 30 మేజర్ న్యూస్ : 2024 సంవత్స రం తో పాటు ఐదేళ్ల పదవీకాలంలో నిరంతరం నియోజకవర్గ అభివృద్ధికి రేయంబవళ్ళు చేసిన పనిని ప్రజలు గుర్తించలేదని మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆవేదన వ్యక్తం చేశారు. నేటి దినపత్రిక సూర్యతో ఆయన సోమవారం మాట్లాడేరు. తన పదవీ కాలంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రాధాన్యత అయిన సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా అర్హులు అందరికీ మంజూరు చేయించారన్నారు. మరొకవైపు అభివృద్ధిని కూడ పరుగులు పెట్టించానన్నారు. దీనిలో భాగంగా షుగర్ ఫ్యాక్టరీ గ్రాంట్ రూపంలో 89 కోట్లు మంజూరు చేయించానని, టిటిడి శ్రీవాణి పథకంలో 158 దేవాలయాలు ఆధునికరణకు నిధులు మంజూరు చేయించానని చెప్పారు . జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా 150 కోట్ల నిధులు తో ఇంటింటి కొళాయిలు ఏర్పాటు చేశానన్నారు. నాడు నేడు, సచివాలయలకు నూతన భవనాలు, రహదారుల నిర్మాణానికి ఐదేళ్లలో నియోజకవర్గంలో 1500 కోట్ల పైగా నిధులు మంజూరు చేయించానని వివరించారు. అయినప్పటికీ తన కష్టాన్ని, కృషిని ప్రజలు గుర్తించలేదని కన్నీటి పర్యంతమయ్యారు. 2024 సంవత్సరం తన జీవితంలో చీకటి సంవత్సరంగా మిగిలిపోనున్నదని వ్యాఖ్యానించారు.

# క్రీడా స్ఫూర్తి కలిగి ఉండాలి



**నియోజకవర్గస్థాయి గ్రిక్స్ పోటీలను ప్రారంభించిన ఎంఎల్ఏ శిరీష**

పలాస డిసెంబర్ 30 మేజర్ న్యూస్: క్రీడా స్ఫూర్తి ప్రతీ ఒక్క విద్యార్థిలోను కలిగి ఉండాలని పలాస నియోజకవర్గ శాసనసభ్యులు గౌతు శిరీష కోరారు.సోమవారం నియోజవర్గ స్థాయి క్రీడా (గ్రిక్స్)పోటీలను ఎంఎల్ఏ గౌతు శిరీష ప్రారంభించారు.పలాస నియోజకవర్గం వజ్రపుకొత్తూరు మండలం గోవిందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు మరియు రాష్ట్ర అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు, వజ్రపుకొత్తూరు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కర్ని రమణ తో కలిసి క్రీడా పోటీలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ శ్రీకాకుళం ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 14,17 బాలబాలికల నియోజవర్గ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ శిరీష మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలలో ఆసక్తి కనబరిచి రాణించాలని కోరారు. క్రీడల వల్ల శరీరానికి కావలసిన వ్యాయామం, ఆరోగ్యం,దృఢంగా ఏర్పడుతాయని వివరించారు.ఈ కార్యక్రమంలో వజ్రపుకొత్తూరు మండల టీడీపీ నాయకులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

పరవాడ,డిసెంబర్ 30, మేజర్ న్యూస్: భూ సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అన్నారు. సోమవారం పరవాడ లో తాసిల్దార్ అంబేద్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.రైతులు,భూ సమస్యలు ఉన్న లబ్ధిదారులు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలో ప్రభుత్వ భూములు, గెడ్డలు, వాగులు, కబ్జాలకు గురి కాకుండా సంరక్షించాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులదే నని అన్నారు. అనంతరం ప్రజల నుండి వినతలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు, ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాస్ ,తహసిల్దార్ అంబేద్కర్, ఎంపీడీవో శ్యాంసుందర్ , టిడిపి సీనియర్ సభ్యులు పైలా సన్యాసిరావు మాస్టారు ,మాజీ జడ్పిటిసి సభ్యులు పైల జగన్నాథరావు, మాజీ ఎంపీపీ మాసరపు అప్పలనాయుడు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు బొద్దపు శ్రీను కాసులు, తానాం సర్పంచ్ కన్నూరు దేవి రమణ, రావాడ గ్రామ సర్పంచ్ మోటూరు సన్యాసి నాయుడు , ముత్యాలంపాలెం గ్రామ సర్పంచ్ చింత కాయల సుజాత ముత్యాలు , జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లా కార్యదర్శి బుగుడి రామ గోవింద్ , కె ఎన్ఆర్ , పైలా రామచంద్ర రావు, మాజీ సర్పంచ్ చుక్కా రాము నాయుడు, ఉమ్మడి ఎన్ డి ఏ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### నర్సీపట్నం విద్యుత్ శాఖ కార్యాలయంలో

# తాచుపాము కలకలం




నర్సీపట్నం డిసెంబర్ 30 మేజర్ న్యూస్: నర్సీపట్నం మున్సిపాలిటీ పెదబొడ్డేపల్లిలో గల విద్యుత్ శాఖ ప్రధాన కార్యాలయంలో సోమవారం సాయంత్రం తాచు పాము కలకలం రేపింది. నేరుగా కార్యాలయంలోకి చొరబడ్డ పాము కాసేపు హల్ చల్ చేసింది. దీంతో విద్యుత్ సిబ్బంది తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సుమారు 6 అడుగుల పొడవు ఉన్న ఈ పాము కార్యాలయంలోకి రావడంతో అందరూ ఒక్కసారిగా షాక్ అయ్యారు డైరెక్ట్ గా కార్యాలయంలోకి తాచుపాము చొరబడడంతో ప్రమాదం తప్పిందని ఏడిఈ త్రినాథ్ తెలిపారు. సిబ్బంది దాన్ని హతమార్చడంతో ఊపిరి పీల్చుకున్నారు.

### ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో

# జోరుగా టిడిపి సభ్యత్వ నమోదు



అనందపురం డిసెంబర్ 30 మేజన్ న్యూస్ :రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు పిలుపు మేరకు ఆనందపురం మండలంలో బంటుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఆకుల వారి కల్లాలు, కాలనీ, తెలుగుదేశం పార్టీ భీమిలి నియోజవర్గం నాయకులు బంటుపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, కార్యకర్తలకు నాయకులకు తెలుగుదేశం పార్టీ అండగా వారి కుటుంబానికి తోడుగా ప్రమాద బీమా పాలసీను నాయకులు కార్యకర్తలతో చేయించారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బంటుపల్లి గోవిందరావు, మీసాల శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయంలో హెూమం



ఆరిలోవ, డిసెంబర్ 30 (మేజర్ న్యూస్): జీవీఎంసీ 9వ వార్డు సంజయ్ గాంధీ కాలనీ శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయంలో అమావాస్య ను పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులతో వేదమంత్రాల మధ్య హెూమం నిర్వహించారు. రానున్న నూతన సంవత్సరం లో గ్రామ ప్రజలందరూ అమ్మవారి ఆశీస్సులతో అష్ట ఐశ్వర్యల తో ఆనందంగా గడపాలని ఈ హెూమం నిర్వహించారు. అమ్మవారి హెూమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 31న శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

## గొలుగొండ ఎస్సై పి రామారావు



గొలుగొండ మేజర్ న్యూస్. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని ఎవరైనా సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురి చేసినట్లయితే అటువంటి వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ పి రామారావు అన్నారు. సోమవారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో ఎస్సై రామారావు మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను ఆహ్లాదకరంగా ఆమోదయోగంగా హాని రహితంగా ఉండాలని అలాగే ప్రజాశాంతి పద్ధతులకు విగాథం కలిగించే లాగా సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా ఉండకూడదు అన్నారు నూతన సంవత్సర వేడుకల్లో 31న అర్ధరాత్రి అది మీరి ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. ప్రజా శాంతి భద్రత రక్షణ కోసం 31న ఆంక్షలు విధించుచున్నట్లు వెల్లడించారు అర్ధరాత్రి రోడ్డు మీద వేడుకలకు అనుమతి లేదని అన్నారు అలాగే మద్యం మత్తులో వాహనాలు నడిపిన గుంపులుగా రోడ్లపైకి చేరిన కేకలు వేస్తూ రోడ్లపై తిరిగిన బైక్ లకు సైలెన్సర్ తీసివేసి శబ్దాలతో హొరెత్తించిన బాణాసంచా పేల్చిన కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎస్సై పి. రామారావు హెచ్చరించారు.

# నెల్లిమర్ల జూట్ మిల్ ను తెరిపించాలి

## శ్రామిక సంఘం డిమాండ్



నెల్లిమర్ల, డిసెంబరు 30, మేజర్ న్యూస్: నెల్లిమర్ల జూట్ మిల్ ను తక్షణమే తెరిపించాలని శ్రామిక సంఘం అధ్యక్షులు చిక్కాల గోవింద కోరారు. నెల్లిమర్ల జ్యూట్ మిల్ సమీపం పాతపోస్టాఫీసు వద్ద సోమవారం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో చిక్కాల గోవిందరావు మాట్లాడుతూ ఈ ఏడాది జూన్ నెల మొదటి వారం జీతం కార్మికులకు చెల్లించడంతో పాటు, 2023-24 సంబంధించి బోనస్ రూ.3 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మిల్లు తెరిపించి వారంలో కార్మికులకు పని కల్పించాలని చెప్పారు. 2023-24లో ఉద్యోగవిరమణ చేసిన కార్మికులకు పిఎఫ్ చెల్లించాలని చెప్పారు. యాజమాన్యం పంపిణీ చేసిన పోస్టుడేటెడ్ చెక్కులకు సొమ్ము జమచేయాలని కోరారు. ఉద్యోగ విరమణ చేసిన కార్మికులందరికీ గ్యాట్యూటీ చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో శ్రామిక సంఘం కార్యదర్శి బేతా అప్పారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ సముద్రపు సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ రెడ్డి సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు తుది జాబితా ప్రచురణ

నెల్లిమర్ల, డిసెంబరు 30, మేజర్ న్యూస్: ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు తుది జాబితాను స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రదర్శన చేశారు. తహశీల్దార్ సుదర్శన రావు ఆదేశాల మేరకు ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ వివి ఆర్ జగన్నాథరావు నోటీసు బోర్డులో పెట్టారు. ఆయన మాట్లాడుతూ వచ్చే ఏడాది మార్చిలో నిర్వహించనున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సంబంధించి ఓటరు నమోదుకు అందించిన దరఖాస్తులు మేరకు తుది ఓటర్ల జాబితా విడుదల చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో హెచ్ డిటి రవిశంకర్, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ ప్రసన్న కుమార్ పాల్గొన్నారు.



# 31న ఎస్ ఎం సి సభ్యులకు శిక్షణ

నెల్లిమర్ల, డిసెంబరు 30, మేజర్ న్యూస్ : ఎస్ ఎంసి సభ్యులకు ఈనెల 31న శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంఇఓలు యు సూర్యనారాయణ మూర్తి, ఈపు విజయ్ కుమార్ చెప్పారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు. ప్రతి పాఠశాల నుంచి శిక్షణా కార్యక్రమానికి ఎస్ ఎంసి సభ్యులు హాజరు కావాలని కోరారు. ఉదయం 9 గంటలకు నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి జరజాపుపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ శిక్షణా కార్యక్రమం ప్రారంభమవుతోందని చెప్పారు.



## అన్ని పోగొట్టుకున్న ఒంటరి మహిళను

# చేరదీసిన ఏ యూ టీ డి సంస్థ



సీతమ్మ ధార డిసెంబర్ 30 (మేజర్ న్యూస్ ): ఈ ఫోటోలో వున్నా ఆమె పేరు బొబ్బిలి రాధా (30), విజయవాడ నుంచి వచ్చింది. భర్త విడాకులు తీసుకుని వేరే పెళ్ళి చేసుకున్నాడు. వారం క్రితం తల్లి చనిపోవడంతో ఒంటరిదయిపోయింది. వైజాగ్ వచ్చేసింది, సులభ్ కాంప్లెక్స్ దగ్గర పదివేల రూపాయలు ఉన్న తన బ్యాగ్ దొంగిలించడంతో బస్టాండ్ దగ్గర ఉంటుంది. 2 వ పట్టణ పోలీసులు గమనించి ఏయూటీడి జీవియంసి లేడీస్ షెల్టర్ హెూంకి అప్పగించారు. సంస్థ కార్యదర్శి ప్రగడ వాసు గారు ఉపాధి చూసుకుని హాస్టల్ కు వెళ్ళిపోవాలని రాధకి సూచించడం జరిగింది.

## జిల్లా స్థాయిలో ప్రతిభ చూపాలి: ఎం ఈ ఓ

పార్వతిపురం రూరల్ డిసెంబర్ 30 ( మేజర్ న్యూస్): జిల్లా స్థాయిలో జరిగే సైన్స్ పోటీల్లో మంచి ప్రతిభ చూపించి పాఠశాల యొక్క పేరును నీలపాలని ఎంఈఓ విమల కుమారి, ప్రసాద్ రావులు అన్నారు. 16 ఉన్నత పాఠశాలల నుండి గ్రూప్ ప్రాజెక్టులు 25, వ్యక్తిగత ప్రాజెక్టులు 18, ఉపాధ్యాయ ప్రాజెక్టులు ఐదు, క్విజ్ కోసం 25 మంది విద్యార్థులు మండలంలోని పెద్ద బండపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన ఎంపిక లో సోమవారం పాల్గొన్నారు. ఈ సైన్స్ ఇవ్వరాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయిని గౌరీ స్టాల్స్ ను ప్రారంభించారు. ప్రతి విభాగం నుండి ఒక్కొక్కరిని ఎంపిక చేసి జిల్లా జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ కు పంపించడం జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి కర్రి ప్రసాద రావు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారి యొక్క ప్రతిభను ప్రదర్శించారు.



# పాల్ జి బ్రిక్స్ మిషనరీ పైపులు ధ్వంసం చేసిన ఏనుగులు

**రూముల డోర్లు, డ్రమ్ములు, ముక్క ముక్కలుగా ధ్వంసం చేసిన కరిరాజులు**

**ద్వారపురెడ్డి శ్రీనుకు చెందిన పంప్ సెట్, పైపులు ధ్వంసం.. పంటలు ధ్వంసం చేస్తుండడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు**

గరుగుబిల్లి, డిసెంబర్ 29, మేజర్ న్యూస్: పార్వతీపురం శ్రీకాకుళం ప్రధాన రహదారి పరిధిలోని సుంకి గ్రామ సమీపంలో రహదారి పక్కనే ఉన్న పాలజీ బ్రిక్స్ మిషనరీ తో పాటు, పైపులు ఆదివారం రాత్రి ఏనుగులు ధ్వంసం చేశాయి. అదే విధముగా పాల్ జి బ్రిక్స్ ఇండస్ట్రీ సిబ్బంది ఉండేందుకు వీలుగా నిర్మిం చిన రూములకు సంబంధించిన డోర్లు, వాటర్ పైపులు, డ్రమ్ములను ముక్క ముక్కలుగా ఏనుగులు ధ్వంసం చేశాయని బ్రిక్ ఇండస్ట్రీ యజమాని మరడాన సురేష్ తెలి పారు. పాల్ జి బ్రిక్స్ ఇండస్ట్రీని జీవనోపాధి నిమిత్తం ఏర్పాటు చేసు కున్నామని అయితే ఏనుగులు పైపులు రూములకు సంబంధించిన డోర్లు, నీటి పైపులు, డ్రమ్ములు, ముక్క, ముక్కలుగా ధ్వంసం చేయ డంతో తీవ్ర నష్టాలకు గురయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు. పగలు పామాయిల్ తోటల్లో సేద తీరుతు న్న ఏనుగులు రాత్రి సుంకి గ్రామ పరిసరాల్లో సంచరిస్తూ పలువురు రైతులకు చెందిన వరి ,అరటి , పామాయిల్ మొక్కలను ధ్వంసం చేస్తున్నాయి. గడిచిన కొద్ది రోజుల నుంచి సుంకి గ్రామ పరిసరాల్లో తిష్ట వేసిన ఏనుగులు గుంపు రైతులకు తీవ్ర నష్టం కలుగజేస్తున్నాయి. ఈఏడాది తనకు పండిన వరి పంట మొత్తం ఏనుగులు తినేయడంతో తీవ్ర నష్టాలకు గురయ్యామని ద్వారపురెడ్డి శ్రీనువాసరావు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్తు మోటార్ పంప్ సెట్ తో పాటు అరటి పంటలను ధ్వంసం చేశాయి. అరటి , పామాయిల్ కూరగాయల పంటలతో పాటు, పంట పొలంలో ఉన్న మోటార్ పైపులను ధ్వంసం చేయ డంతో తీవ్ర నష్టంకు గురయ్యామని గులిపల్లి మహేష్ తెలిపారు. గడిచిన కొద్దిరోజుల నుంచి ఏనుగులు గుంపు వరి పంటను ధ్వంసం చేస్తున్నాయని ఈమేరకు ఏనుగులను తరలిం చేందుకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన ద్వారపురెడ్డి శ్రీనువాసరావు, పెనుగంటి నారనాయుడు, పెనుగంటి గౌరునాయుడు ,గౌళ్ళు అన్నపూర్ణమ్మ, గౌళ్ళు చంద్ర మౌళి, తదితరులు తెలిపారు. ఏనుగులు సంచరిస్తుండడంతో ఆయా గ్రామాల కు చెందిన రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఏనుగులు వల్ల పంట నష్టపోయిన రైతులతో పాటు విద్యు త్ మోటార్లు పైపులు ధ్వంసం చేయ డంతో నష్టాలకు గురైన రైతులకు త్వరితగతిన పరిహారం అందజేసేం దుకు చర్యలు చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



# విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకత వెలికి తీయాలి

**మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి వెల్లడి.. మండల స్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శనకు చక్కని స్పందన**

**ఎంఈఓ దత్తి అప్పలనాయుడు, హైస్కూల్ హెచ్ ఎం ఎస్ ఎల్ పాత్రుడు..**

గరుగుబిల్లి ,డిసెంబర్ 30 ,మేజర్ న్యూస్: విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంత గానో దోహదపడతాయని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని జి పైడితల్లి అన్నారు. మండల కేంద్రం లోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠ శాలలో సోమవారం మండలస్థాయి విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహిం చారు. ఈసందర్భంగా మండల స్థాయిలో నిర్వహించిన విద్య వైజ్ఞా నిక ప్రదర్శనలో ఆయా గ్రామాలకు చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలకు చెందిన విద్యార్థులు పలు ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఇందు లో విజేతలుగా నిలిచిన వారికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి, మండల విద్యాశాఖ అధి కారి దత్తి అప్పలనాయుడు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఎస్ ఎల్ పాత్రుడు, తది తరులు బహుమతులు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సమా వేశంలో ఎంపీడీవో పైడితల్లి మాట్లా డుతూ విద్యార్థుల ఆలోచనకు గుర్తింపు తేవాలంటే ఉపాధ్యాయుల ప్రోత్సాహం తప్పనిసరి అని పేర్కొ న్నారు. మండల విద్యాశాఖ అధికారి దత్తి అప్పలనాయుడు మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచన లను వెలికి తీయడానికి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని తెలి పారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ ఎల్ పాత్రుడు మాట్లాడుతూ విద్య వైజ్ఞానిక ప్రదర్శనలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం పి డి వో కార్యాలయం ఏవో నాలి అర్జున రావు, మండల విద్యాశాఖ అధికారి (2) కె కొండలరావు, ఉపాధ్యాయులు కల్లూరి రవీంద్ర, సి ఆర్ పి బోను రామకృష్ణ, ఒకేషనల్ ఇన్స్టక్టర్ ఏ శ్రీనువాసరావు, తదితరులు పాల్గొ న్నారు.



# 22 మందితో ఎస్,ఎఫ్,ఐ మండల కమిటీ...

సీతానగరం డిసెంబర్ 30 మేజర్ న్యూస్ : మండలం లో ఎస్,ఎఫ్,ఐ ఆధ్వర్యంలో మండల మహా సభలు నిర్వహించడం జరిగింది, ఈ వేదికగా 22 మందితో మండల కమిటీ వేసి మండల కమిటీ తోనే అధ్యక్ష కార్యదర్శిలుగా ఎన్నుకోబడి బబ్బులు అధ్యక్షులు దిలీప్ కార్యదర్శిలుగా ఎన్నిక య్యారు, ముందుగా ఈ మహా సభలను ప్రారంభ సూచిగగా మాట్లాడి ఎస్,ఎఫ్,ఐ జిల్లా కమిటీ సభ్యులు, కె. డేవిడ్ స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం జెండాను ఆవిష్కరించి ప్రారంభిచారు. ఈ మహాసభలకు ఉద్దేశిస్తూ జిల్లా ఉపాధ్యక్షులు టి. అఖిల్ మాట్లాడుతూ... విద్యారంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, ముఖ్యంగా హనర్స్ డిగ్రీ మేజర్, మైనర్ విధానాన్ని రద్దు చేయాలని, అదేవిధంగా సీతానగరం మండలం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉన్నపటికి హాస్టల్ సదుపాయం లేదని. సొంతభవనం ఏర్పాటు చేయాలని, ఉన్నత అధికారులు స్కూల్ కాలేజీలను పరిశీలించాలని, లేని పక్షంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆదోళన చేస్తామన్నారు. అలాగే ఈ మహాసభలు భవిష్యత్తు కర్తవ్యాలు వేదికగా ఉప యోగించుకోవాలి అలాగే విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయాలని, అదేవిధంగా విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో మత్తు పదార్థాలకు బానిస అవుతున్నారు. దానివల్లన విద్యార్థులు కుటుంబాలకు దూరం అవుతున్నారని, దొంగ తనాలకు అలవాటు పడి హత్యాచారాలు చేయడానికి కూడా వెనకాడడం లేదని, దీనివలన వాళ్ల జీవితాలను కోల్పోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు హెచ్. సింహాచలం పట్టణ కమిటీ సభ్యులు సాయి కుమార్ అదేవిధంగా సీతానగరం మండల కమిటీ సభ్యులు దీపిక, కిషోర్, మణి కార్తీక్, వాసు, విద్యార్థులు పాల్గొన్నారు.



# త్వరితగతిన సమస్యలు పరిష్కారానికి చర్యలు

## మండల ఉప తహసిల్దార్ బూరాడ సుందర్రావు వెల్లడి

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలువురు వినతులు అందజేత

గరుగుబిల్లి, డిసెంబర్ 30, మేజర్ న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందజేసిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టనున్నామని మండల ఉప తహసిల్దార్ బూరాడ సుంద ర్రావు అన్నారు. మండల తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వ హించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాలకు చెందిన పలువురు తమ సమస్యలను పరిష్కరించాలని కోరు తూ వినతులను అందజేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భూములకు సంబంధించిన సమ స్యలను పరిష్కరించాలని ఆయా గ్రామాలకు చెందిన పలువురు విన తులను అందించారు. అనంతరం ఉప తహసిల్దార్ సుందర్రావు మాట్లా డుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందజేసిన సమస్యలను సకాలంలో పరిష్కరించడం జరుగు తుందని తెలిపారు.




## కళాజాత ఆధ్వర్యంలో ఆరోగ్య

# విషయాలపై అవగాహన



డిసెంబర్ 30, గుమ్మ లక్ష్మీపురం (మేజర్ న్యూస్) : పార్వతిపురం ఐటీడీఏ పిఓ ఆశుతోష్ శ్రీవాత్సవ ఆదేశాల మేరకు ఏజెన్సీలో మారుమూల గిరిజన ప్రాంతాలలో ఆరోగ్య విషయాల పైన మలేరియా, డెంగ్యూ,ఫైలేరియా మరియు సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి లక్షణాలకు తీసుకోవలసిన జాగ్రత్తల పైన తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం కళాకారులు వి ఎస్ ఆర్ రూరల్ మీడియా కళాజాత బృందం ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కళా ప్రదర్శనలు వీధి నాటిక, మ్యాజిక్ షో, జానపద గీతాలతో హాస్యవల్లులతో ప్రజలకు వివరిస్తూ కళాకారులు కళా ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. ఈ కళాపదర్శనలు చూసి ప్రజలు ఆకర్షితులై తిలకిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తాడికొండ పి హెచ్ సీ వైద్యధికారి డా. మండంగి బుద్దేశ్వర రావు ఆధ్వర్యంలో ఋషిణి కాలనీ, నిగరం, జొల్లగూడ, కన్నయ్య గూడ, జె కె పాడు గ్రామాల్లో ఈ కార్యక్రమాలు సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆరోగ్య కార్యకర్త లు ఎస్. వి. ప్రకాష్. బి.లక్ష్మణ, దీపిక, జ్యోతి లక్ష్మి, ధనలక్ష్మి, సి. హెచ్. ఒ లు స్వాతి, దివ్యభారతి, అనూష పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి

## విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



విజయనగరం క్రైం , మేజర్ న్యూస్ : నూతన సంవత్సర వేడుకలను జిల్లాలో ప్రశాంతయుతంగా నిర్వహించుకోవాలని, వేడుకల పేరుతో ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా నిర్వహించుకొనేందుకు ప్రజలకు జిల్లా ఎస్పీ కొన్ని సూచనలు చేసారు. 31 రాత్రి బహిరంగ ప్రదేశాల్లో, రహదారులపై నూతన సంవత్సర వేడుకలను నిర్వహించరాదన్నారు.మద్యం సేవించి వాహనాలు నడవరాదన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తామన్నారు. వాహనాలను అతివేగంగా నడిపినా, బైక్ రేసులు నిర్వహించినా, ట్రిపుల్ రైడింగు చేసినా వారిపై కేసులు నమోదుచేస్తామన్నారు. ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ఆయా వాహనాలను సీజ్ చేస్తామన్నారు. డిసెంబరు 31న నూతన సంవత్సర వేడుకల పేరుతో అర్ధ రాత్రి ఒంటి గంట తరువాత ప్రజలెవ్వరూ రహదారులపై తిరగరాదన్నారు. మైనర్లుకు వారి తల్లిదండ్రులు వాహనాలను ఇవ్వవద్దరాదన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేకంగా డ్రైవ్ చేపడతామని,ఎవరైనా మైనరు డ్రైవింగు చేసి పట్టుబడితే, వారిపైనా, వారికి వాహనాలిచ్చిన తల్లిదండ్రులు లేదా ఆయావాహన యజమానులపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఎటువంటి అల్లర్లు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా వ్యాప్తంగా ముఖ్య కూడళ్ళలో పోలీసుబందోబస్తు, పికెట్లును ఏర్పాటు చేసామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో కేకులు కట్ చేయడం, నృత్యాలు చేయడం, బహిరంగ పార్టీలు నిర్వహించడం, డిజే/లౌడుస్పీకర్లుతో పెద్ద శబ్ధం చేస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. వేడుకలో పేరుతో మందుగుండు సామగ్రిని కాల్చడం, ప్రదర్శించడం లేదా ఉపయోగించినా చర్యలు తప్పవన్నారు. బహిరంగ ప్రదేశాల్లో పెద్ద సంఖ్యలో గుమిగూడడం, వేడుకలు నిర్వహించడం, ప్రజాశాంతికి భంగం కలిగించినా చర్యలు తప్పవన్నారు. మహిళలు, యువతులను వేధించడం, ఈవ్ టీజింగుకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వం నిర్ధేశించిన సమయం వరకు మాత్రమే మద్యం విక్రయాలు జరపాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తేఆయా మద్యం షాపులు, బార్లపైన కూడా చర్యలు తప్పవ న్నారు. హోటళ్ళు, రెస్టారెంట్లలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించేందుకు ఎటువంటి అనుమతులు లేవన్నారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. డిసెంబరు 31న రాత్రి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాత్రి పెట్రోలింగు, గస్తీని ముమ్మరం చేసామన్నారు. అంతేకాకుండా, అల్లర్లు జరగకుండా ముఖ్య కూడళ్ళలో పోలీసు పికెట్లును ఏర్పాటు చేసామన్నారు.ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యులతో ఇంటి వద్దనే జరుపుకోవాలని, పోలీసుశాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ కోరారు.

# ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి

పార్వతీపురం, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ :పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,ఐపిఎస్ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ డా., ఓ.దిలీప్ కిరణ్ సోమవారం జిల్లా పోలీస్ కార్యాలంలో ""ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు,భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి



సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని,తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయానికి పంపవలెనని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 04 ఫిర్యాదులు అందాయిఈ స్పందన కార్యక్రమంలో అదనపుఎస్పీతోపాటుగా ,డి.సి.ఆర్.బి.హెచ్ సి తాతబాబు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కుటుంబం చెంతకు చేరిన దివ్యాంగురాలు




సీతమ్మ ధార డిసెంబర్ 30 ( మేజర్ న్యూస్ ): కన్న తల్లే అవిటిదానివి అని పదే పదే అంటుంటే తట్టుకోలేక ఈ అమ్మాయి తల్లితో గొడవపడి ఇళ్ళు వదిలి వైజాగ్ వచ్చేసింది. ఈ అమ్మాయి పేరు జయపు వరలక్ష్మి (28), ఊరు రాజమండ్రి దగ్గర దివాన్ చెరువు.10 సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడు ఫోలియో రావడంతో రెండు కాళ్లు ఒంకరపోయి నడవలేని స్థితికి చేరుకుంది. ఏయూటీడికి ఆర్.పి.ఎఫ్ పోలీసులు ఇచ్చిన సమాచారంతో రైల్వే స్టేషన్కు వెళ్లి వరలక్ష్మిని షెల్టరుకి తీసుకురావడం జరిగింది. ఈ అమ్మాయి తండ్రి మీద ప్రేమతో కుటుంబ సభ్యులకు ఫోన్ చెయ్యడంతో కజిన్ బ్రదర్ రాకేష్ రాజమండ్రి నుంచి వచ్చాడు. రాకేష్ జరిగినదంతా చెప్పడంతో వరలక్ష్మికి నచ్చజెప్పి తమ్ముడు రాకేష్ తో క్షేమంగా రాజమండ్రి పంపించడం జరిగింది.

# ఆంధ్రప్రదేశ్ కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిభ పురస్కారాలు

పాయకరావుపేట డిసెంబర్ 30 మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ద్వితీయ వార్షికోత్సవం నంద్యాలలో గోపిశెట్టి పద్మావతి కల్యాణ మండపంలో నిర్వహించారు.ఈ




కార్యక్రమంలో అనకాపల్లి కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా ఎస్ ఎస్ సి పరీక్షల్లో 580 మార్కులు సాధించిన 13 మంది విద్యార్థులకు రూ.10000,మెరిట్ సర్టిఫికెట్ అందించారు.గుంటపల్లి గ్రామానికి చెందిన గట్టెం శ్రీలేఖ,అరట్లకోట గ్రామానికి చెందిన గర్లంక గీత శ్రీ, పాయకరావుపేట పట్టణానికి చెందిన బల్ల రోహిత్ వెంకట పెరుమాళ్ళు పాయకరావుపేట మండలం నుంచి ప్రతిభ పురస్కారాలు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో గండం శ్రీరామ్ మూర్తి రాష్ట్ర ఉపాధ్యక్షులు అనకాపల్లి జిల్లా, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పాఠశాలను సందర్శించిన ఎంఈడి విద్యార్థులు



దుంబ్రిగుడ, డిసెంబర్ 30 మేజర్ న్యూస్:- మండలంలోని అడపా వలస జిపిఎస్ పాఠశాలలో సోమవారం ఎంఈడి యూనివర్సిటీ అఫ్ హైదరాబాద్ విద్యార్థులు జ్యోత్స్న, లలిత సందర్శించి గిరి విద్యార్థులకు బోధిస్తున్న విద్యా విధాన జ్ఞానం, పాఠశాలలో కల్పించే సౌకర్యాల ఏర్పాటులో భాగంగా సర్వే చేసి అడిగి తెలుసుకుని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాలలో విద్యార్థులు చదువుతున్న విద్యా బోధనపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆ పాఠశాల విద్యార్థులకు, పెన్నులు నోట్ బుక్స్, శుద్ధ ముక్కలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విజ్ఞాన ప్రదర్శనలతో సృజనాత్మకత వెలికితీత



**నెల్లిమర్ల, డిసెంబరు 30, మేజర్ న్యూస్:** విజ్ఞాన ప్రదర్శనలతో సృజనాత్మకత వెలికితీయొచ్చని ఎంఇఓలు యు సూర్యనారాయణ మూర్తి, ఈపు విజయ్ కుమార్ చెప్పారు. నెల్లిమర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం మండల స్థాయి సైన్స్ ఫెయిర్ ని సికెఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మజ్జి సత్యనారాయణ ప్రారంభించారు. కార్యక్రమానికి సైన్స్ ఫెయిర్ కమిటీ సభ్యులు కొండవెలగాడ ఉన్నత పాఠశాల హెచ్ ఎం జ్ఞానశంకర్, నెల్లిమర్ల ఉన్నత పాఠశాల హెచ్ ఎం ఆనంద్ మూర్తి హాజరయ్యారు. మండలంలో 19 ఉన్నత పాఠశాలల నుంచి సైన్స్, మ్యాథమెటిక్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు విజ్ఞాన ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. న్యాయ నిర్ణేతలుగా నెల్లిమర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల మేథమెటిక్స్ లెక్చరర్ ఎన్ జ్యోతిర్మయి, ఫిజిక్స్ లెక్చరర్ కె రవిశంకర్ వ్యవహరించారు. సైన్స్ ఫెయిర్ లో భాగంగా నెల్లిమర్ల, రామతీర్థం ఉన్నత పాఠశాలలు బుక్ ఫెయిర్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఓలు మాట్లాడుతూ విజ్ఞాన ప్రదర్శనలతో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయొచ్చని చెప్పారు. సైన్స్ ఫెయిర్ లో ఉపాధ్యాయుల విభాగంలో రామతీర్థం ఉన్నత పాఠశాల ఫిజిక్స్ స్కూల్ అసిస్టెంట్ విజ్ఞాన ప్రదర్శన"స్మార్ట్ రైల్వే ప్లాట్ఫారం" అనే ప్రాజెక్టు ప్రథమ స్థానం దక్కికించుకుంది.విద్యార్థుల గ్రూపు విభాగంలో కొండవెలగాడ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థులు ఎ పార్థు, బి మోహిత్ విజ్ఞాన ప్రదర్శన"ఆటోమెటిక్ వాకింగ్ బ్రిడ్జ్ ఆన్ రైల్వే ప్లాట్ఫారం "అనే ప్రాజెక్టు ప్రథమ స్థానంలో నిలిచింది. విద్యార్థుల వ్యక్తిగత విభాగంలో నెల్లిమర్ల ఎంజెపి గురుకుల పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థిని 'లైఫ్ సేవింగ్ స్లిప్పర్స్ అనే ప్రాజెక్టుప్రథమ బహుమతి దక్కించుకుంది. జనవరి 3న నిర్వహించనున్న జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో వీరు పాల్గొంటారని చెప్పారు.

# మహిళలపై నేరాలు తగ్గుముఖం పట్టాయి

**వార్షిక మీడియా సమావేశంలో పార్వతీపురం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,ఐపిఎస్**

**శాంతిభద్రతల ప్రాధాన్యత రోడ్డు సేఫ్టీ, గంజాయి కట్టడి, సైబర్ మోసాల నియంత్రణపై పటిష్ట చర్యలు, అవగాహన**






పార్వతీపురం, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ :మహిళలు, పిల్లలు, ఎస్సీ ఎస్టీలపై నేరాల కట్టడిపై ప్రత్యేక దృష్టి సారించి ఈ కేసుల్లో భారీగా శిక్షలు పడేలా పోలీసుల కృషి చేసినట్లు జిల్లా ఎస్ పి ఎస్ వి మాధవ్ రెడ్డి తెలిపారు. పోలీస్ ఛాంబర్ లో వార్షిక విలేకరుల సమావేశం సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విరివిగా సాంకేతికత వినియోగం.నేరాల నియంత్రణ, అసాంఘిక కర్యకలాపాల అడ్డుకట్టకు రంగంలోకి డ్రోన్లువినియోగిస్తున్నామని తెలియజేసారు. ఈ సందర్భంగా 2024 సం.లో జిల్లా పోలీస్ శాఖ సాధించిన ప్రగతి,ఛేదించిన కేసుల వివరాలు వెల్లడించేందుకు గత సంవత్సరం కంటే నేరాలు క్రైమ్ రేటు తగ్గిందన్నారు. ఆక్సిడెంట్ కేసులు, మహిళలు పై ఆగాయిత్యాలు, రేపు కేసులు, తగ్గుముఖం పట్టాయని ఈ సందర్భంగా తెలియజేసారు. అలాగే నాటు సారా కేసులు, గంజాయి, బెల్ట్ షాప్ లు,సైబర్ నేరాలు పెరిగాయాన్నారు. చాలావరకు లోకాలదాత్ లో రాజి మార్గంలో కొన్ని కేసులు పరిస్కారం అయ్యాయని ఈ సందర్భంగా తెలియజేసారు.రహదారి భద్రత: రహదారి భద్రతకు అత్యంత ప్రాధాన్యత కల్పించి, ప్రతీ రోజు రోడ్డు ప్రమాదాలు జరగకుండా భద్రత చర్యలు చేపడుతున్నామన్నారు. బ్లాక్ స్పాట్ లను గుర్తించి శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని, పోలీస్ అధికారులు వారి పరిధిలో గల రహదారులు మీద ఏర్పడిన గుంతలు పూడ్చడం, రహదారి మలుపుల వద్ద తుప్పలు/డొంకలు తొలగించడం ,భద్రత ప్రమాణాలకు సంబంధించి హెచ్చరిక బోర్డ్స్ ఏర్పాటు చేసామని, హెల్మెట్ లేకపోవడం వలన కలిగే అనర్ధాలు గురించి ప్రజలకు అవగహన కార్యక్రమాలు చేపట్టి రోడ్డు భద్.

# ప్రపంచ తెలుగు మహా సభలలో ఉమా కవికి, దేవానంద్‌లకు సన్మానం



గుమ్మలక్ష్మీపురం(మేజర్ న్యూస్),డిసెంబర్ 30, :సాహితీ చైతన్య కిరణాల అధ్యక్షులు డా.భోగెల ఉమామహేశ్వరరావుకు, ఉపాధ్యక్షులు పి. దేవానంద్ లకు నిర్వాహకులు డా.జీవి పూర్ణచందు,జి.సుబ్బారావు ఆధ్వర్యంలో అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి విజయవాడలో నిర్వహించిన ప్రపంచ తెలుగు మహాసభల్లో ఘన సన్మానం చేశారు. 6వ ప్రపంచ తెలుగు మహాసభలు రెండవ రోజు రెండవ వేదికపై బాలల సాహిత్యం,యువతకు రచనలపై ప్రాధాన్యత అంశంపై ఉమా కవి, దేవానంద్ లు ప్రసంగించారు. ఈ సమావేశంలో కూడా ఉమాకవికి దేవానంద్ లను సన్మానించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా ప్రముఖ పద్యకవి దాలి నాయుడు మాట్లాడుతూ, సాహిత్యంలో, రచనల్లో యువత ప్రాముఖ్యత ఉండాలని, ఆ దిశగా కళాశాల, పాఠశాలలో ఉపాధ్యాయుల కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉమామహేశ్వరరావు, దేవానంద్ లు మాట్లాడుతూ, తెలుగు భాష అభివృద్ధి చెందాలన్నా, యువతకు ప్రాధాన్యత కలగాలన్న పాఠశాల, కళాశాలలోనే ఉపాధ్యాయులే యువతకు ముందు ఉంచడంలో సహకరించినప్పుడు యువ సాహిత్యానికి పెద్ద పీట వేసినట్టు ఉంటుందని అన్నారు.అదేవిధంగా ఉమాకవి రచించిన తెలుగు భాష అక్షర కిరణాలు పోస్టర్ను ప్రముఖ కవులు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గాయకులు గోరేటి వెంకన్న, భవనచంద్ర, మార్గదర్శి శైలజా కిరణ్, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వి రమణ, యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, జనసేన ఎమ్మెల్యే మండల బుద్ధ ప్రసాద్,కృష్ణాజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు జీవి పూర్ణ చందు, గుత్తికొండ సుబ్బారావు కాంగ్రెస్ ప్రతినిధి తులసి రెడ్డి,వేదికపై మాట్లాడారు. ఈ సమావేశాల్లో ఉత్తరాంధ్ర కవులు, అయ్యల సోమయాజులు, మొటూరు నారాయణ రావు, జె. వి. కుమార్,పీవీ దుర్గాప్రసాద్, ముట్నూరు ఉపేంద్ర శర్మ, జంధ్యాల శరత్ బాబు, ఎల్ సత్యానందం, కె. వి. రాజారావు,ఎస్.మహమ్మద్ రఫీ(ఈవేమన,), భమిడిపాటి గౌరీశంకర్, బుర్రి కుమార్ రాజు వావిలపల్లి రాజారావు,,తెప్పల కృష్ణమూర్తి,కె. వి రాజారావు తదితరులకు కూడా కవితా సదస్సులో పాల్గొన్నందుకు 6వ ప్రపంచతెలుగు కవులసమావేశంలో ఒక బ్యాగ్, మేమెంటో, సర్టిఫికెట్,బ్యాడ్జి,అమ్మ భాష కాపాడుకుందాం, ఆత్మాభిమానం పెంచుకుందాం తెలుగు భాష పై మార్పు వ్యాస సంకలనం పుస్తకం, ఆహ్వాన పత్రిక ఇచ్చి ఘనంగా సత్కరించారు.

# నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా నిర్వహించు కోవాలి

## ఎస్ఐ బి గణేష్



నెల్లిమర్ల, డిసెంబరు 30, మేజర్ న్యూస్: నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్ఐ బి గణేష్ వెల్లడించారు. నెల్లిమర్ల పోలీసుస్టేషన్ లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వేడుకల పేరిట నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. 31 రాత్రి బహిరంగ ప్రదేశాల్లో, రహదారులపై నూతన సంవత్సర వేడుకలను నిర్వహించరాదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడవరాదన్నారు. వాహనాలను అతివేగంగా నడిపినా, బైక్ రేసులు నిర్వహించినా, ట్రిపుల్ రైడింగు చేసినా వారిపై కేసులు నమోదుచేస్తామని ఎస్ఐ హెచ్చరించారు. ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ఆయా వాహనాలను సీజ్ చేస్తామన్నారు. 31న నూతన సంవత్సర వేడుకల పేరుతో అర్ధ రాత్రి ఒంటి గంట తరువాత ప్రజలెవ్వరూ రహదారులపై తిరగరాదన్నారు. మైనర్లకు వారి తల్లిదండ్రులు వాహనాలను ఇవ్వరాదన్నారు.ఎటువంటి అల్లర్లు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మండల వ్యాప్తంగా పోలీసుబందోబస్తు, పికెట్లును ఏర్పాటు చేసామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో కేకులు కట్ చేయడం, నృత్యాలు చేయడం, బహిరంగ పార్టీలు నిర్వహించడం, డిజే లౌడుస్పీకర్లుతో పెద్ద శబ్ధం చేస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.వేడుకలో పేరుతో మందుగుండు సామగ్రిని కాల్చడం, ప్రదర్శించడం లేదా ఉపయోగించినా చర్యలు తప్పవని ఎస్ఐ చెప్పారు.

# సైన్స్ ఫెయిర్ వలన విద్యార్థులలో మానసిక స్థాయి గుర్తించవచ్చు

**మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను తిలకించిన ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి**

గుమ్మలక్ష్మీపురం (మేజర్ న్యూస్), డిసెంబర్ 30, సైన్స్ ఫెయిర్ వలన విద్యార్థులలో మానసిక స్థాయిని గుర్తించవచ్చని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. సోమవారం గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో



భద్రగిరి ఏపీ గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో మండల స్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనల వలన విద్యార్థులలో నైపుణ్య స్థాయిని గుర్తించవచ్చని, అలాగే ఆలోచన విధానాలను పెంపొందించొచ్చని అన్నారు. మండలంలోని వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను పరిశీలించి, వాటి పని తీరు గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా మండల పార్టీ అధ్యక్షులు పాడి సుదర్శనరావు, ఎంఈఓ బి.చంద్రశేఖర్, గురుకుల పాఠశాలల ప్రిన్సిపల్స్ సురేష్, వరప్రసాద్ బాబు, ప్రాధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

# మండల స్థాయి శాఖలపై ఎంపీడీవో సమీక్ష

పార్వతిపురం రూరల్ డిసెంబర్ 30 (మేజర్ న్యూస్): మండల పరిధిలో గల హౌసింగ్, ఐసిడిఎస్ ,ఆర్డబ్ల్యూస్ ,పిఎసిఎస్ ,హౌస్ హోల్డ్ సర్వేలపై ఎంపీడీవో రూపేష్ సమీక్ష నిర్వహించారు. ఇటీవల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రైతుల వివరాలు ఈ నెల 31వ తేదీలోగా ఆన్లైన్ పూర్తిచేసి కేవైసీలు చేయాలని స్పష్టంగా చెప్పడంతో ఆ పురోగతిని ఎంపీడీవో సోమవారం సమీక్ష నిర్వహించారు అలాగే అంగన్వాడీ మరమ్మతులు ఎంతవరకు



వచ్చాయి ఏ అంగన్వాడీలో పని ఏ విధంగా ఉన్నది అన్నదానిపై ఐసిడిఎస్ అధికారులతో చర్చించారు. అంతేకాకుండా హౌసింగ్ విభాగానికి సంబంధించి ప్రధాన మంత్రి ఆవాస్ యోజన టు కింద ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారో అర్హులను గుర్తించారా లేదా అన్న దానిపై హౌసింగ్ అధికారులతో మాట్లాడారు. ప్రధానంగా మండల పరిధిలో గల ప్రాథమిక పరపతి సంఘాల్లో కొన్ని సంఘాలు ఇప్పటికే సతశాతం ఆన్లైన్ వివరాలు రైతులు పూర్తి కావడంతో ఎంపీడీవో మండిపడ్డారు. సచివాలయ పరిధిలో గ ల అగ్రికల్చర్ ఆఫీసర్లకు సహకారం తీసుకొని త్వరగా ఆన్లైన్ చేయాలని సూచించారు సి.ఎస్.ఆర్ అనంత కుమార్ ఈ సమీక్షకు హాజరై పూర్తి వివరాలను వెల్లడించారు పిఎసిఎస్ పరిధిలో గల సీఈఓ ల పనితీరు మెరుగుపడాలని రైతుల వివరాలు క్షేత్రస్థాయిలో గ్రామాల్లో పర్యటించి పూర్తి వివరాలు తీసుకోవాలని ఎంపీడీవో సూచించారు ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇప్పిలికి ఎమ్మెల్సీ సురేష్ బాబు పరామర్శ



నెల్లిమర్ల, డిసెంబర్ 30, మేజర్ న్యూస్: చీపురుపల్లి వైఎస్సార్సీపీ సీనియర్ నాయకుడు ఇప్పిలి అనంతంను ఎమ్మెల్సీ డాక్టర్ పివివి సూర్యనారాయణ రాజు(సురేష్ బాబు) సోమవారం పరామర్శించారు. అనంతం తండ్రి సత్యం ఇటీవల మృతి చెందారు. దీంతో ఆయన స్వగ్రామం రామలింగాపురంలో సత్యం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# ఆరిలోవలో నూతన సంవత్సర వేడుకలకు గట్టి బందోబస్తు

**గొడవలకు పాలు పెడితే కఠిన చర్యలు తప్పవు**

**ఆరిలోవ సీఐ సిహెచ్ మల్లేశ్వరరావు**

ఆరిలోవ, డిసెంబర్ 30 (మేజర్ న్యూస్): నూతన సంవత్సర వేడుకలు అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆరిలోవ పోలీస్ స్టేషన్ సిఐ గట్టి బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ, రోడ్లపై బైకులతో స్పీడ్ డ్రైవ్ చేసిన, గొడవలకు పాల్పడిన కేసులు నమోదు చేస్తామని అన్నారు. ప్రధాన కూడలిలైన ఆరిలోవ కాలనీ చివరి బస్ స్టాప్ , టిఐసి పాయింట్, చినగదిలి, పెదగదిలి, గాంధీనగర్, డైరీ ఫారం, హనుమంతు వాక ప్రదేశాలలో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు



చెప్పారు. ట్రాఫిక్ పోలీసులతోఅనుసందనామై ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నారు. మద్యం సేవించి స్పీడుతో వాహనాలు నడిపి ఎదుటివారి ప్రమాదాలకు కారణమైతే వాహనం సీజ్ తో పాటు జైలు శిక్ష తప్పదు అన్నారు. డిజె సౌండ్స్ కు అనుమతులు లేవని ఎవరైనా వీటిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# గణితశాస్త్రంలో డాక్టరేట్ పొందిన సీతానగరం వాస్తవ్యుడు సూర్యనారాయణమూర్తి

సీతానగరం డిసెంబర్ 30 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని గణితశాస్త్ర ఉపాధ్యాయుడిగా ఎంతో పేరుగాంచిన కొడుకళ్ళ జగన్నాథరావుమాస్టారు పుత్రుడు సూర్యనారాయణమూర్తి గణితశాస్త్రంలోనే డాక్టరేట్ పొంది తండ్రికి తగ్గతనయుడుగా అందరి మన్ననలు పొందారు. సీతానగరం మండల కేంద్రంలో ఉంటున్న రిటైర్డ్ జగన్నాథరావుమాస్టారు సీతానగరంమండలం లోని ఎంతోమందికి అప్పట్లో గణితం సులభంగా బోధించి అందరికీ గణితంపై భయాన్ని పోగొట్టి మక్కువను పెంచారు. గణితశాస్త్రఉపాధ్యాయుడే కాకుండా ప్రధానోపాధ్యాయునిగా పనిచేసి పదవీ విరమణచేశారు. ఆయన కుమారుడు కొడుకళ్ళ సూర్యనారాయణమూర్తి విశాఖపట్నం గీతండీమ్డ్ టుబి యూనివర్సిటీలో గణితశాస్త్రంలో "ఏ స్టడీ ఆన్ ఇంటర్వెల్ వాల్యూడ్ ట్రెపీ జాయిడల్ ఇన్ట్యూషన్ ఏస్టిక్ పజీ సెట్స్ ఫర్ ర్యాంకింగ్ అండ్ ఇట్స్ అప్లికేషన్"అనే అంశంపై పరిశోధన చేసి పి.హెచ్డీ సాధించి డాక్టరేట్ పొందారు. యూనివర్సిటీ గణిత శాస్త్ర హెడ్ డాక్టర్ వి.శిరీష రీసెర్చ్ గైడ్ ఆధ్వర్యంలో పరిశోధనపూర్తిచేసినట్లు తెలిపారు. త్వరలో జరగనున్న విశ్వవిద్యాలయం కాన్వకేషన్ కార్యక్రమంలో డాక్టరేట్ తీసుకోనున్నట్లు తెలిపారు. పదవీవిరమణచేసిన గణిత శాస్త్ర ఉపాధ్యాయులు జగన్నాథరావు-సత్యవతి దంపతులకు ముగ్గురు కుమారులు కాగా కృష్ణప్రసాద్, రవిప్రకాష్ లు ఐఐటి, ఐ ఎస్ ఐ లలో ఉన్నత విద్యను అభ్యసించి సాఫ్ట్వేర్ ఇంజనీర్లుగా పనిచేస్తుండగా, గణిత శాస్త్రంలో డాక్టరేట్ సాధించిన సూర్యనారాయణమూర్తి విజయనగరం మహారాజా కళాశాలలో సహాయ ఆచార్యునిగా పనిచేస్తున్నారు. డాక్టరేట్ సాధించిన సూర్యనారాయణమూర్తి గణిత శాస్త్రంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సదస్సులలో పాల్గొని పలు పరిశోధనా పత్రాలను సమర్పించడం జరిగిందన్నారు. గణితశాస్త్రంలో తన తండ్రి అడుగుజాడల్లో నడిచి నేడు శాస్త్రంలోనే డాక్టరేట్ సాధించడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన



తెలిపారు. తమతండ్రి పేరును తగ్గకుండా ముగ్గురు కుమారులమైన మేము చక్కగా చదువుకొని ఉన్నత విద్యనునేర్చుకొని క్రమశిక్షణతో ఉండటమే నాన్న గారికి ఇచ్చిన గిఫ్ట్ అని మూర్తి తెలిపారు. డాక్టరేట్ సాధనలో నాన్నగారితోపాటు తనభార్య లక్ష్మీప్రసన్న ప్రోత్సాహం మరువలేనిదని మూర్తి తెలిపారు. జగన్నాథరావు మాస్టారు కుమారుడు కె ఎస్ ఎన్ మూర్తి డాక్టరేట్ సాధించడంపట్ల సీతానగరం మండల ప్రజలు ఆయనకు, మాస్టారుకు అభినందనలు తెలిపారు.

# పది వితంతు పింఛన్లు మంజూరు

సీతానగరం డిసెంబర్ 30 మేజర్ న్యూస్ : మండలంలోని కొత్తగా 10 పెన్షన్లు మంజూరైనట్లు ఎంపీడీవో పి త్రివిక్రమ రావు తెలిపారు సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత నవంబరు నుంచి డిసెంబర్ 15 లోపు పింఛన్లు అందుకుంటూ మృతిచెందిన భర్తల యొక్క పింఛన్లను రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన మార్గదర్శాలు మేరకు వాళ్ల యొక్క భార్యలకు పింఛన్లు మంజూరు అయినట్లు అలాగే ఈ నెల 31వ తేదీన



పింఛన్లను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పంపిణీ చేయడం జరుగుతుందని అలాగే గడిచిన రెండు నెలలు మూడు నెలలు పింఛన్లు సొమ్మును తీసుకొని వారికి కూడా ఈనెల పింఛన్ లో కలిపి ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# దశాబ్దాల ఇక్కట్లకు తెర

## గుర్లగెడ్డపై కల్వర్టు నిర్మించిన ఎటోర్ సంస్థ

**- ప్రారంభించిన మాజీమంత్రి,జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ కుమార్**

మెంటాడ, డిసెంబరు 29 మేజర్ న్యూస్ :- మండలంలోని గుర్ల గ్రామం వద్ద గెడ్డపై ఎట్టకేలకు కల్వర్టు ప్రారంభమైంది. ఇక్కడి గెడ్డపై కల్వర్టు లేక దశాబ్దాలుగా అన్నివర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ గెడ్డ ఆవల ఉన్న వ్యవసాయ భూములకు వెళ్లివచ్చేందుకు రైతుల అవస్థలు



వర్ణనాతీతం. పంట ఉత్పత్తులు తెచ్చుకోడానికి అనేక వ్యయప్రయాసలకు గురయ్యేవారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కూడా ఇబ్బందులకు గురయ్యేవారు. గెడ్డ ఉధృతి సమయంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయేవి. అలాగే, ఈ గెడ్డ అవతల ఉండే అనంతగిరి మండల సుమారు 10 గ్రామాలవారు, మెంటాడ మండలం పనుకువాని వలస,శిలకన్న వలస గిరిజనులు కూడా తీవ్ర ఇక్కట్లు పడేవారు. ఇక్కడ కల్వర్టు నిర్మాణం కలగానే మిగిలిపోయింది. గత వైసీపీ హయాంలో నిధులు మంజూరైనా పనులు జరగలేదు. కాగా, అనంతగిరి మండల పరిధిలో ఇటీవల వెంచర్లు వేసిన ఏటోర్ ప్రైవేటు సంస్థ..రాకపోకలు, రవాణా నిమిత్తం 50లక్షలతో పైపు కల్వర్టు నిర్మించింది. దీన్ని, మాజీమంత్రి, జిసిసి చైర్మన్ కిడారి శ్రవణ్ కుమార్ ఆదివారం ప్రారంభించారు. ఇన్నేళ్లకు ఇక్కట్లు తొలగాయని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎటోర్ గ్రూప్ ల సంస్థ ఫౌండర్,సి ఈ ఓ బి నగేష్, రొంపిల్లి సర్పంచ్ చిరంజీవి, బొద్దాన జగదీష్ పుర్నాన అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్‌లు పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

**అధికారుల వినతి మేరకు ఒకరోజు ముందు పంపిణీకి ప్రభుత్వం నిర్ణయం**

**ఎంపీడీవో జి పైడితల్లి వెల్లడి**



గరుగుబిల్లి, డిసెంబర్ 30, మేజర్ న్యూస్: మండలంలో మంగళవారం ఫించన్ లు పంపిణీకి సంబంధించి మండల పరిషత్తు అభివృద్ధి కార్యాలయం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. నూతన సంవత్సర వేడు కలు సందర్భముగా జనవరి 1న అధికారులు శుభాకాంక్షలు తెలియ జేసేందుకు వెళ్ళనున్నారు. ఈనేపథ్యంలో అధికారుల వినతి మేరకు ఒకరోజు ముందు పంపిణీకి ప్రభుత్వం నిర్ణయించింది. మండలంలో పింఛన్ లు పంపిణీకి సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేశా మని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని జి పైడితల్లి వెల్లడించారు. ఫించన్ లు పంపిణీకి సంబంధించి ఆయా గ్రామాల సచివాలయ సిబ్బందికి తగు సూచనలు సలహాలను అంద జేయడం జరిగిందని ఎంపీడీవో పైడితల్లి పేర్కొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**ఎస్ఐ ఎం రాజేష్**



సీతానగరం డిసెంబరు 30, మేజర్ న్యూస్:నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్ఐ ఎం రాజేష్. వెల్లడించారు. ఈ మేరకు ఆయన మాట్లాడారు. వేడుకల పేరిటనిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. 31 రాత్రి బహిరంగ ప్రదేశాల్లో, రహదారులపై నూతన సంవత్సర వేడుకలను నిర్వహించరాదన్నారు. మద్యం సేవించి వాహనాలు డ్రైవింగ్ చేయకూడదని. వాహనాలను అతివేగంగా నడిపినా, బైక్ రేసులు నిర్వహించినా, ట్రిపుల్ రైడింగు చేసినా వారిపై కేసులు నమోదుచేస్తామని . ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ఆయా వాహనాలను సీజ్ చేస్తామని. 31న నూతన సంవత్సర వేడుకల పేరుతో అర్ధ రాత్రి ఒంటి గంట తరువాత ప్రజలెవ్వరూ రహదారులపై తిరగరాదన్నారు. మైనర్లకు వారి తల్లిదండ్రులు వాహనాలను ఇవ్వరాదని.ఎటువంటి అల్లర్లు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మండల వ్యాప్తంగా పోలీసుబందోబస్తు నిర్వహిస్తామని. బహిరంగ ప్రదేశాల్లో కేకులు కట్ చేయడం, నృత్యాలు చేయడం, బహిరంగ పార్టీలు నిర్వహించడం, డిజే లౌడుస్పీకర్లుతో పెద్ద శబ్దం చేస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని. వేడుకలో పేరుతో మందుగుండు సామగ్రిని కాల్చడం, ప్రదర్శించడం లేదా ఉపయోగించినా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు అలాగే కొత్త సంవత్సరం పురస్కరించుకొని మండలంలో ప్రజాప్రతినిధులకు. పత్రిక విలేకరులకు. గ్రామ పెద్దలకు. గ్రామస్తులకు తన తోటి సిబ్బందికి మరియు గ్రామ సచివాలయ అధికారులకు. మండల స్థాయి అధికారులకు. సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# మెరకముడిదాంలో సైన్స్ ఫేర్ పోటీలు.!

**విజేతలకు బహుమతులు అందజేసిన ఎంఈఓలు చంద్రశేఖర్ ధర్మ శ్రీను.!**

మెరకముడిదాం డిసెంబర్ 30 మేజర్ న్యూస్. మండల విద్యాశాఖ అధికార్లు ఎం. చంద్రశేఖర రావు, టి. ధర్మ శ్రీను ల ఆధ్వర్యంలో మెరకముడిదాం మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన పోటీలు సోమవారం నిర్వహించారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శన పోటీలకు 11 ఉన్నత పాఠశాలల 6 ప్రాధమిక ఉన్నత పాఠశాలలు తో పాటు గర్భాం ఆదర్శ పాఠశాల, మెరకముడిదాం కస్తూర్బా



గాంధీ పాఠశాలల నుండి టీచర్ విభాగం విద్యార్థి విభాగం, గ్రూపు విభాగాలలో వైజ్ఞానిక ప్రదర్శన పోటీలు జరిగాయి. ఈ మూడు విభాగాల్లో జరిగిన వైజ్ఞానిక ప్రదర్శన పోటీలు విజేతలును మూడు కేటగిరీలుగా విభజించారు. వారి వివరాలు ఈ క్రింద విధంగా ఉన్నాయి. టీచర్ విభాగం ప్రథమ స్థానంలో ఎం వి రాజు గణితం జడ్పీహెచ్ఎస్ బిల్లలవలస, ద్వితీయ స్థానంలో జి మధుసూదనరావు జడ్పీహెచ్ఎస్ గోపన్నవలస, జి. అప్పలనాయుడు జడ్పీహెచ్ఎస్ బైరిపురం విజేతలుగా నిలిచారు. విద్యార్థి విభాగంలో ప్రథమ స్థానంలో కె. శ్రావణి ఎంపియుపి స్కూలు ఇప్పలవలస ద్వితీయ స్థానంలో జి. హరీష్ జెడ్పిహెచ్ఎస్ గోపన్నవలస, తృతీయ స్థానంలో బి. ఉదయ కాత్యాయని జడ్పీహెచ్ఎస్ మెరకముడిదాం వారు విజేతలగాను , గ్రూపు విభాగంలో ప్రథమ స్థానం లో గర్భాం జడ్పీహెచ్ పాఠశాల, ద్వితీయ స్థానంలో గర్భాం ఆదర్శ పాఠశాల, తృతీయ స్థానంలో కస్తూర్బా గాంధీ పాఠశాల లు విజేతలుగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఎం. చంద్రశేఖర్ టీ. ధర్మ శ్రీనులు , మెరకముడిదాం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. ఎల్లంనాయుడు, గర్భాం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డివిఎస్ అరుణ, కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ గౌస్ బేగం బుదరాయవలస పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ రామ మోహన్ రావు తోపాటు మండలంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు రెండు ఫిర్యాదులు

సీతానగరం, డిసెంబర్ 30, మేజర్ న్యూస్:పార్వతీపురం జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నాడు ఏర్పాటుచేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు రెండు ఫిర్యాదులు అందాయని ఎంపీడీవో పి త్రివిక్రమ రావు తెలిపారు. ఈ మేరకు కృష్ణరాయపురం గ్రామానికి చెందిన ఒకే ఆయన రెండు అంశాలకు కూడిన దరఖాస్తులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేసి సంబంధిత అధికారులకు పంపించమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటి ఉమామహేశ్వరరావు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు. మండల వెలుగు అధికారి శ్రీరాములు . పలు శాఖల అధికారులు గ్రామాల కార్యదర్శులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# నాలుగేళ్లుగా వైసిపి సర్పంచ్ దాష్టీకం

**టీడీపి నాయకుని ఇంటి వద్ద రహదారికి అడ్డంగా గొయ్యి... అచ్చియ్యపేటలో ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారుల నిర్వాకం**

**రోడ్డుకు అడ్డంగా కాలువ తీశారు పై కప్పును మరిచారు!.. రహదారికి ఆవల ఇళ్ళుకు దారి కరువాయే!**

**ప్రమాధకరంగా ప్రజల రాకపోకలు?.. కల్వర్టు నిర్మాణానికి వైసిపి నాయకుని మొకాలడ్డు?**

అనకాపల్లి, డిసెంబర్ 30, మేజర్ న్యూస్: అనకాపల్లి మండలంలోని సుందరయ్యపేట గ్రామంలో వైసిపి సర్పంచ్ దాష్టీకానికి నాలుగేళ్లుగా గ్రామ టీడీపి నాయకులు, కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అచ్చియ్యపేట గ్రామంలో రోడ్డుకు ఆనుకొని మురుగునీటి కాలువలను ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు నాలుగేళ్ల కిందట నిర్మాణం చేసారు. అయితే కాలువ నిర్మాణ సమయంలో వీధి రహదారికి, ప్రధాన రహదారికి మధ్య కాలువ నిర్మాణం చేసి పై కప్పును నిర్మించకుండా వదిలేశారని, ఫలితంగా ఆ వీధిలోని ప్రజల రాకపోకలకు ప్రమాధకంగా మారాయని, మురుగునీటి కాలువపై చిన్న కల్వర్టు నిర్మాణానికి గ్రామ సర్పంచ్ మోకాలడ్డు పెడుతూ కక్షపూరితంగా ఒంటి ఎద్దు పోకడలో వ్యవహరిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కూటమి ప్రభుత్వం



అధికారంలోకి వచ్చినా గ్రామాల్లో వైసిపి నాయకులు పాలన జరుగుతుందని, గ్రామ టీడీపి నాయకుడు, కార్యకర్తలు వైఎస్ఆర్సీపీ నాయకుల వలన ఇప్పటికీ ఇబ్బందులు పడుతున్నారని గ్రామ టీడీపి నాయకుడు రేఖా రమణ మూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్డీవో, ఎంపీడీఓలకు పలుమార్లు ఫిర్యాదులు ఇచ్చినా స్పందనలేదని, ఇటీవల ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు.

అనకాపల్లి నియోజకవర్గ టీడీపి ఇన్చార్జి పీలా గోవింద సత్యనారాయణ, బీజేపీ ఎంపీ సీఎం రమేష్, అనకాపల్లి శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి రాంకీ, తదితర కూటమి నాయకులు గ్రామాల్లో పాలనపై దృష్టి సారించాలని గ్రామ ప్రజలు, టీడీపి నాయకులు, కార్యకర్తలు ఈ సందర్భంగా కోరారు.

# కొయ్యూరు ఆదివాసి జే ఏ సి ఆధ్వర్యంలో రాజ్యాంగ సదస్సు

**రాజ్యాంగ పితామహుని పై అనుచిత వ్యాఖ్యలు తగదు**

కొయ్యురు డిసెంబర్ 30మేజర్ న్యూస్ : కొయ్యూరు మండలం రాజేంద్ర పాలెం లో ఉన్న గిరిజన భవన్ వద్ద ఆదివాసి జే ఏ సి ఆధ్వర్యంలో రాజ్యాంగ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమం లో ఆదివాసి జే ఏ సి జిల్లా కమిటీ మెంబర్.ఎస్.అశోక్.లాల్ మాట్లాడుతూ అణగారిన వర్గాలకు అంబేద్కర్ దేవుడు అంబేద్కర్ లేని ప్రజా స్వామ్యం ను మేము చూడలేం రాజ్యాంగ బద్ధంగా ఎన్నిక ద్వారా చట్ట సభలకు వెళ్లి ఆ చట్టాలను నిర్వీర్యం చేయడమే కాకుండా రాజ్యాంగ పితామహుని పై చట్ట సభలలో అనుచిత వ్యాఖ్యలు చేయడం దేశాన్ని అవమానించడమే అయ్యా మీ కొత్త రాజ్యాంగం మాకు అక్కరలేదు. మీకు పరిపాలన చేత కాకుంటే రాజీనామా చేయండి. లేదా రాజకీయాల



నుండి తప్పుకోండి అంతే కానీ అవమానించడం తగదు అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సుప్రీం కోర్టు న్యాయమూర్తి డిల్లీ పోలీస్ స్టేషన్ లో వేసిన కేసును దర్యాప్తు చేసి ప్రజా స్వామ్యం ను కాపాడాలి .సామాన్యుడికి ఒక న్యాయం రాజకీయ నాయకులుకు మరొక న్యాయం అన్నట్లు వ్యవహరించ కుండా ఈ దేశం లో అందరికి సమన్యాయం జరగాలి అని ఈ విషం పై నా దేశ ప్రజలు మౌనం తగదు ప్రతిఒక్కరూ గొంతు ఎత్తాల్చిన అవసరం ఉందని ఈ విషయం ఎ ఒక్క రాజకియ పార్టీకి చెందిన సమస్య కాదు ఈ దేశంలో ఉన్న ప్రతీ భారతీయుడికి సంబంధించిన అంశం అని అన్నారు. ఈ కార్య క్రమంలో రిటైర్డ్ ఉద్యోగి నర్సి పాపారావు,ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు ఎస్,సూరిబాబు జే ఏ సి నాయకులు,బూరుగు వెంకటరావు,సంఖురమ్మ,పద్మ శ్రీను, కె. చిన్నారావు, సాసం వాని ప్రకాష్,,రాజు బాబు,సోమ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సిఎస్‌గా విజయ్ ఆనంద్ నియామకం పట్ల భీమరశెట్టి శ్రీను హర్షం

మునగపాక మేజర్ న్యూస్ డిసెంబర్ 30 : బీసీల పట్ల సంపూర్ణ విశ్వాసంతో 8 మందికి మంత్రి పదవులు, బిసి వర్గానికి చెందిన నూతన సిఎస్ గా విజయానంద్ నియామకం పట్ల రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు హర్షం వెలిబుచ్చారు, బీసీల పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బడుగు బలహీన వర్గాల వారికి రాజ్యాధికారంలో ప్రాధాన్యం ఇస్తున్న తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రాష్ట్రంలో ఉన్న బీసీలందరూ చరిత్రలో గుర్తుండే విధంగా చేశారన్నారు, కూటమి ప్రభుత్వంలో బీసీ నేతలకు అధికారులకు సముచిత స్థానం కల్పిస్తుంది, బీసీ వర్గానికి చెందిన చింతకాయల అయ్యన్న పాత్రుడు, రాష్ట్ర శాసనసభ స్పీకర్‌గా, కింజారపు రామమోహన్ నాయుడు కేంద్ర మంత్రిగా, టీటీడీ చైర్మన్ శ్యామల రావు, డిజిపి ద్వారకా తిరుమలరావు, రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ నియామకం నిదర్శనం అన్నారు,



గత ఐదేళ్లలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ బీసీలకు అన్యాయం చేశారని రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు విమర్శించారు.

# మెరకముడిదాంలో సైన్స్ ఫేర్ పోటీలు.!

## విజేతలకు బహుమతులు అందజేసిన ఎంఈఓలు చంద్రశేఖర్ ధర్మ శ్రీను.!

మెరకముడిదాం డిసెంబర్ 30 మేజర్ న్యూస్. మండల విద్యాశాఖ అధికార్లు ఎం. చంద్రశేఖర రావు, టి. ధర్మ శ్రీను ల ఆధ్వర్యంలో మెరకముడిదాం మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన పోటీలు సోమవారం నిర్వహించారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శన పోటీలకు 11 ఉన్నత పాఠశాలల 6 ప్రాథమిక ఉన్నత పాఠశాలలు తో పాటు గర్భాం ఆదర్శ పాఠశాల, మెరకముడిదాం కస్తూర్బా గాంధీ పాఠశాలల నుండి టీచర్ విభాగం విద్యార్థి విభాగం, గ్రూపు విభాగాలలో వైజ్ఞానిక ప్రదర్శన పోటీలు జరిగాయి. ఈ మూడు విభాగాల్లో జరిగిన వైజ్ఞానిక ప్రదర్శన పోటీలు విజేతలును మూడు కేటగిరీలుగా విభజించారు. వారి వివరాలు ఈ క్రింద విధంగా ఉన్నాయి. టీచర్ విభాగం ప్రథమ స్థానంలో ఎం వి రాజు గణితం జడ్పీహెచ్ఎస్ బిల్లలవలస, ద్వితీయ స్థానంలో జి మధుసూదనరావు జడ్పీహెచ్ఎస్ గోపన్నవలస, జి. అప్పలనాయుడు జడ్పీహెచ్ఎస్ బైరిపురం విజేతలుగా నిలిచారు. విద్యార్థి విభాగంలో ప్రథమ స్థానంలో కె. శ్రావణి ఎంపియుపి స్కూలు








ఇప్పలవలస ద్వితీయ స్థానంలో జి. హరీష్ జెడ్పిహెచ్ఎస్ గోపన్నవలస, తృతీయ స్థానంలో బి. ఉదయ కాత్యాయని జడ్పీహెచ్ఎస్ మెరకముడిదాం వారు విజేతలగాను , గ్రూపు విభాగంలో ప్రథమ స్థానం లో గర్భాం జడ్పీహెచ్ పాఠశాల, ద్వితీయ స్థానంలో గర్భాం ఆదర్శ పాఠశాల, తృతీయ స్థానంలో కస్తూర్బా గాంధీ పాఠశాల లు విజేతలుగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఎం. చంద్రశేఖర్ టీ. ధర్మ శ్రీనులు , మెరకముడిదాం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. ఎల్లంనాయుడు, గర్భాం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డివిఎస్ అరుణ, కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ గౌస్ బేగం, బుదరాయవలస పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ రామ మోహన్ రావు తోపాటు మండలంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# డి.ఎం. హెచ్ఓ జమాల్ బాషా

డుంబ్రిగుడ, డిసెంబర్ 30 మేజర్ న్యూస్:- గ్రామస్థాయిలో ఉన్నత వైద్యాన్ని గిరిజనులు పొందాలన్నదే లక్ష్యంగా వైద్య ఆరోగ్యశాఖను బలోపేతం చేస్తున్నామని డి.ఎం. హెచ్ఓ జమాల్ బాషా అన్నారు. మండలంలోని కొర్రా పంచాయతీ బొర్రపాలెం గ్రామంలో 104 ద్వారా వైద్య శిబిరం జరిగింది. వైద్య శిబిరాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. గిరిజనులకు అందుతున్న వైద్యం తీరును అడిగి తెలుసుకున్నారు. ఆ గ్రామస్థులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. అనంతరం మందులను పంపిణీ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. మారుమూల గ్రామాల్లో వైద్యం అందుతున్న తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇటీవల డుంబ్రిగుడ పి హెచ్ సి కు జాతీయ స్థాయి గుర్తింపు రావడంపై ఆయన సిబ్బందిని అభినందించారు. ఎమిడమిక్ సీజన్ రాకముందే మరింతగా వైద్యాన్ని విస్తృతం చేసి వ్యాధుల నివారణకు పటిష్ట చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. వైద్యాధికారి రాంబాబు, హెచ్.వి. పద్మ, ఆరోగ్య సయహాకుడు లావరాజు, ఏఎన్ఎం సుశీల, డెటాఎంట్రీ ఆపరేటర్ రాకేష్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# తల్లిదండ్రుల మరణంతో అనాధలైన గిరిజన మైనర్లు

### వారికి అండగా ఉండాలని ప్రభుత్వాన్ని కోరిన మాజీ ఎంపీటీసీ శివరామరాజు



కొయ్యూరు డిసెంబర్ 30మేజర్ న్యూస్ : తల్లి తండ్రి మరణంతో అనాధలుగా మిగిలిన గిరిజన మైనర్లను ప్రభుత్వం ఆదుకోవాలని మంప మాజీ ఎంపీటీసీ శివరామరాజుకోరారు. కొయ్యూరు మండలం మంప పంచాయతీ తుమ్మలబంధ గ్రామనికిచెందిన సెగ్గే మల్లేష్ గురువారం అకాల మృతితో ఆయన ముగ్గురు పిల్లలు దిక్కు లేనివారయ్యారన్నారు. ఐదు సంవత్సరాల క్రితం తల్లి మరణించినప్పటికీ, పిల్లలను తండ్రి మల్లేష్ కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చాడని, ఈ నెల 12 వ తారీకు న మల్లేష్ అకాల మరణంతో పిల్లలు దిక్కులేని వారయ్యారన్నారు.ప్రభుత్వం, సంబంధిత అధికారులు, దాతలు,స్పందించి అనాధ పిల్లలను ఆదుకోవాలనని మాజీ ఎంపిటిసి శివరామరాజుతో పాటు, పలువురు గ్రామస్తులు కోరారు.

# ఎస్.సి, ఎస్.టి అత్యాచారాల పై నమోదైన కేసులు సత్వరమే పరిష్కారం కావాలి

## రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ , సెర్ప్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్



విజయనగరం బ్యూరో, మేజర్ న్యూస్ , డిసెంబరు 30 : ఎస్.సి, ఎస్.టి అత్యాచారాల పై నమోదైన కేసులు సత్వరమే పరిష్కారం చేయాలనీ రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ , సెర్ప్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఎస్.సి, ఎస్.టి కులస్తులకు సంబంధించిన కనీస హక్కులను కాపాడవలసిన బాధ్యత అధికారులందరి పైన ఉందని అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా స్థాయి విజిలెన్సు అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశం లో పాల్గొన్న రాష్ట్ర మంత్రి కొండాల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్.సి., ఎస్.టి వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం అంకిత భావం తో పని చేస్తోందని తెలిపారు. వారి రక్షణ కోసం రూపొందించిన చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కమిటీ సభ్యులు లేవనెత్తిన పలు సమస్యల పై జిల్లా కల్లెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ స్పందించారు. అయన మాట్లాడుతూ ఎస్.సి., ఎస్.టి కాలోనీలలో ఆక్రమించబడిన స్మశానాలను, భూ సమస్యలను గుర్తించి 15 దినాల్లో నివేదిక సమర్పించాలని ఆర్.డి.ఓ లకు సూచించారు. ఈ సమస్యల పై స్థానిక ఎస్.ఐ , తహసిల్దార్ , సర్వేయర్ ముగ్గురూ కలిసి తనిఖీలు నిర్వహించాలన్నారు. అత్యాచారాల నిరోధక చట్టం పై ప్రజలకు అవగాహన కలిగించాలని సభ్యులు చిట్టిబాబు, సూర్యనారాయణ కలెక్టర్ ను కోరగా చట్టం పై అవగాహన కలిగించేందుకు ప్రతి నెల 30 న మండల స్థాయి లో సివిల్ రైట్స్ డే ను జరుపుతున్నామని తెలిపారు. ఇక పై ఆ మినిట్స్ కాపీ ను కూడా కమిటీ సభ్యులకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కోర్ట్ లో 251 కేసు లు పెండింగ్ ఉన్నాయని, వీటిని సత్వరమే డిస్పోజ్ అయ్యేలా చూడాలని పి.పి ను కోరారు. అందుకు అవసరమైన సాక్ష్యాలను వేగంగా సమర్పించాలని పోలీస్ లకు సూచించారు. ఎస్.సి, ఎస్.టి కేసు ల పరిష్కారానికి అవసరమైన కాస్ట్ సర్టిఫికేట్లను తఃసిల్దార్లు 2 రోజుల్లో జారీ చేయాలనీ తెలిపారు. అత్యాచార కేసుల్లో పరిహారం ఆలస్యంగా అందుతుందని సభ్యులు చిట్టిబాబు తెలుపగా త్వరగా అందేలా చర్యలు తీసుకుంటామని , ప్రభుత్వానికి డి.ఓ లేఖ రాస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్.పి వకుల్ జిందాల్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్.సి, ఎస్.టి లకు సంబంధించి 27 కేసులు నమోదయ్యాయని, నలుగురు డి.ఎస్. పి లు విచారణ జరుపుతున్నారని, అందులో 9 కేసు లకు నెంబర్ పడిందని, 3 కేసు లు రిఫర్ చేయడం జరిగిందని, 15 కేసు లు ఇన్వెస్టిగేషన్ లో ఉన్నాయని తెలిపారు. 60 రోజుల్లోనే చార్జ్ షీట్ ఫైల్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సమావేశం లో సంయుక్త కలెక్టర్ సేతు మాధవన్, సభ్యులు పి. చిట్టిబాబు, బసవ సూర్యనారాయణ, సున్నపు రామస్వామి, చంపి సన్యాసి రావు, మజ్జి గణపతి, ఎస్,సి ఎస్,టి ల తో పని చేస్తున్న స్వచంద సంస్థల ప్రతినిధులు రెడ్డి రాజగోపాల్ నాయుడు, ఎం. రాము, అధికారిక సభ్యులు మత్స్య శాఖ డి డి నిర్మల కుమారి, ఎపిజిఎల్ఐ ఎ.డి జి. హైమవతి, ఈపిడిసిఎల్ ఎస్.ఈ ఎం. లక్ష్మణ రావు , జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోండి


### తహసిల్దార్ ఆదిమహేశ్వరరావు



మునగపాక మేజర్ న్యూస్ డిసెంబర్ 30 మండలంలో గంగాదేవి పేట గ్రామంలో సోమవారం తహసిల్దార్ ఎస్ ఆదిమహేశ్వర రావు అధ్యక్షతన రెవెన్యూ సదస్సు జరిగింది, గంగాదేవి పేట ఉప సర్పంచ్ మొల్లేటి దేవి చంద్ర, గ్రామ అభివృద్ధి పై, గ్రామంలో ఉన్న సమస్యలపై తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు, ఈ సదస్సులో ఐదు దరఖాస్తులు వచ్చాయని వీఆర్వో కన్నారావు తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మొల్లేటి దేవి చంద్ర, రీసర్వడిటి పడాల్, వీఆర్వో కన్నారావు, సర్వేయర్ ఇస్సాఫ్, వీఆర్ఏ శ్రీను, కూటమి నాయకులు కాండ్రేగుల నాగేంద్ర, కొలుసు వెంకట అప్పారావు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సమస్యల పరిష్కానికై కట్టుబడి ఉండాలి

## - గ్రామాభివృద్ధి సేవాసంఘం అధ్యక్షులు గంటా నూకరాజు



భీమునిపట్నం, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ : మత్స్యకారుల దైనందిన జీవితంలో వారి సమస్యల పరిష్కారం కోసం నూతనంగా ఎంపికైన మత్స్యకారుల సొసైటీ సభ్యులు ఏకాగ్రతతో పనిచేయాలని గ్రామాభివృద్ధి సేవాసంఘం అధ్యక్షులు గంటా నూకరాజు సభ్యులకు సూచించారు. మత్స్యశాఖ సూచనలతో ఎగువపేట గ్రామంలో సోమవారం సొసైటీ ఎన్నికలు జరిగాయి. ఏకగ్రీవంగా జరిగిన ఈ ఎన్నికలను నిర్వహించుటకు మత్స్యశాఖ నుండి డి. మురళి, సుమాంజలి, సంఘమిత్ర దేవి హాజరయ్యారు. గ్రామాభివృద్ధి సేవాసంఘం, గ్రామ పెద్దలు, స్థానిక మత్స్యకారుల సమక్షంలో జరిగిన ఈ సొసైటీ ఎన్నికల్లో అధ్యక్షునిగా కారి చిన్నారావు, ఉపాధ్యక్షునిగా శీరం లక్ష్మణ, డైరెక్టర్లుగా ఉమ్మిడి చిన్న మసేను, శీరం పోలిరాజు, పుక్కళ్ళ బాలాజీ, గరికిన ఎల్లాజీ, కారి నానాజీ ఎన్నికయ్యారు. ఏకగ్రీవంగా ఎన్నికైన సభ్యులందరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ మత్స్యకారుల జీవనోపాదికి సంబంధించి తన దైనందిన జీవితంలో అనేక సమస్యలు వస్తాయని అన్నారు.

వాటి పరిష్కారం కోసం మత్స్యకారులతో మమేకమై సొసైటీ సభ్యులు పనిచేయాలని అన్నారు. సొసైటీ అభివృద్ధిలో ఎగువపేట గ్రామం ఒక రోల్ మోడల్ గా ఉండాలని గంటా నూకరాజు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి సేవాసంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లిపిల్లి నర్సింగరావు, కార్యదర్శి వాసుపల్లి కొండబాబు, కోశాదికారి బర్రి కొండబాబు, ఆర్గనైజర్ అల్లిపిల్లి అప్పారావు, మరియు సభ్యులు వాసుపల్లి జానకీరామ్,పైడిపల్లి నర్సింగరావు, గ్రామ పెద్దలు వాసుపల్లి గరగయ్య, పుక్కళ్ళ ఎల్లారావు, అల్లిపిల్లి అప్పలస్వామి, వాసుపల్లి చిట్టి, పుక్కళ్ళ అమ్మోరు, మట్టా దాసు, వాసుపల్లి దాసు, పీరుపిల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై మెయిన్ రోడ్ లో అవగాహన ర్యాలీ

తగరపువలస, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ : జీవీఎంసీ కమిషనర్ , జిల్లా కలెక్టర్ , మరియు జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు, సింగిల్ యుజ్ ప్లాస్టిక్ నిషేధం పై , తగరపువలస మార్కెట్ రోడ్డు లో వర్తక వ్యాపారులకు




, మరియు వినియోగదారులకు అవగాహన కల్పిస్తూ , జీవీఎంసీ పారిశుధ్య పని వారితో ఆవగాహన ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ర్యాలీ లో శానిటరీ ఇన్స్పెక్టర్ మహా లక్ష్మి నాయుడు, వార్డ్ సచివాలయం పర్యావరణ కార్యదర్శులు, మేస్త్రీ లు, మరియు మర్చంట్ అసోసియేషన్ వారు పాల్గొన్నారు.

# ఉచిత మెడికల్ మెగా క్యాంప్ నిర్వహించిన లక్ష్మీ గాయత్రి హాస్పిటల్

అక్కయ్యపాలెం మేజర్ న్యూస్ డిసెంబర్ 30: విశాఖ ఉత్తర నియోజకవర్గం 44వ వార్డులో 2024 వ సంవత్సరంలో ఆఖరి ఆదివారం కావడంతో నందగిరి నగర్ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో లక్ష్మీ గాయత్రి హాస్పిటల్ ఎండి కాండ్రేగుల వెంకట రామ్ కుమార్ సహాయ సహకారంతో ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.వి.రాం కుమార్ మాట్లాడుతూ 2024 సంవత్సరంలో ఎన్నో ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించామని ఎంతోమంది కి ఉచితంగా మందులు పంపిణీ చేసామని ఆయన అన్నారు. నందగిరి నగర్ లో ప్రతినెల మొదటి ఆదివారం న ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నామని 2024వ సంవత్సరం చివరి ఆదివారం కావడంతో ఉచితంగా మెడికల్ క్యాంపు నిర్వహించామని 150 మంది వరకు జనరల్ చెకప్ చేశామని అని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ గాయత్రి హాస్పిటల్ డాక్టర్ రమేష్, నర్సు సుజాత, మెడికల్ సిబ్బంది దినేష్, నందగిరి నగర్ సేవా సంఘం అధ్యక్షులు జయకుమార్, ఉపాధ్యక్షుడు వెంకన్న, సెక్రటరీ గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# తోటగరువు హై స్కూల్‌లో విజ్ఞాన ప్రదర్శన

ఆరిలోవ, డిసెంబర్ 30 (మేజర్ న్యూస్): జీవీఎంసీ 10 వ వార్డు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాల స్థాయి విజ్ఞాన ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనలో 8 ఇతివృత్తాలలో 8, 9 ,10 తరగతులు చదువుతున్న విద్యార్థులు వ్యక్తిగత బృంద ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయ సిబ్బంది కేటగిరీలో కూడా ఉపాధ్యాయులు తమ ప్రదర్శనలను ప్రదర్శించారు. వీటి నుండి వ్యక్తిగత కేటగిరి నుండి, బృంద కేటగిరి, ఉపాధ్యాయ కేటగిరీల ఎంపిక కాబడిన ప్రదర్శనలను 31న శ్రీ కృష్ణాపురం నందుగల ఏపీఎస్ డబ్ల్యుఆర్ పాఠశాలలో జరిగే మండల స్థాయి పోటీలలో ప్రదర్శించబడును. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని జి కే డి భవాని అలాగే సైన్స్, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# కబడ్డీ లో ప్రథమ స్థానం కైవసం చేసుకున్న విశాఖ ఇంజనీరింగ్ కాలేజీ కళాశాల విద్యార్థులు...

మద్రిపాలెం, మేజర్ న్యూస్: స్థానిక విశాఖ ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో చదువుతున్న ఇంజనీరింగ్ విద్యార్థులు డిసెంబర్ 28 వ తేదీన విజ్ఞాన మహోత్సవం సందర్భంగా విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన స్పోర్ట్స్ మీట్ లో పాల్గొనడం జరిగింది. ఈ స్పోర్ట్స్ మీట్ లో విశాఖ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు కబాడీలో పాల్గొని ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. ఈ ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు విజ్ఞాన్ కళాశాల యాజమాన్యం గోల్డ్ మెడల్, సర్టిఫికెట్, సేల్డ్ లతో బహుమతులు ప్రధానం చేశారు. ఈ ప్రథమ స్థానం పొందిన విద్యార్థులు గుంటూరులో జరగబోయే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు అర్హత సాధించారు. అర్హత సాధించిన విద్యార్థులకు విశాఖ ఇంజనీరింగ్ కళాశాల కళాశాల చైర్మన్ జి. సత్యనారాయణ, ప్రిన్సిపాల్ హెచ్.వి ప్రదీప్ వర్మ, సిఎస్ ఈ విభాగా అధిపతి కే.తేజస్విని అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మాట్లాడుతూ. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మాట్లాడుతూ భవిష్యత్తులో అన్ని క్రీడల్లో విద్యార్థి విద్యార్థులు రాణించేలా శిక్షణ ఇవ్వాలని సూచిస్తూ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కుశ రాజు, రూప అభినందించారు. ఈ ఎంపిక పట్ల కళాశాల అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com



# నిత్యం వెలుగుతున్న వీధిలైట్ల సమస్య పరిష్కరించండి

## విద్యుత్ శాఖను కోరిన జనసేన నాయకుడు అద్దెపల్లి గణేష్

నర్సీపట్నం డిసెంబర్ 30 , మేజర్ న్యూస్ : నర్సీపట్నం మున్సిపాలిటీలో పగలు రాత్రి తేడా లేకుండా వెలుగులు విరజిమ్ముతున్న వీధిలైట్ల సమస్యను తక్షణం పరిష్కరించాలని, మున్సిపాలిటీ ప్రజలపై పడుతున్న భారాన్ని తగ్గించాలని జనసేన పార్టీ నర్సీపట్నం పట్టణ అధ్యక్షుడు అద్దేపల్లి గణేష్ విద్యుత్ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జనసేన నాయకులతో కలిసి ఏపీ ఈపీడీసీఎల్ ఈ ఈ రామకృష్ణకు సోమవారం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా అద్దేపల్లి గణేష్ మాట్లాడుతూ, మున్సిపాలిటీలో సుమారు 350 నుండి 400 వీధిలైట్లు నిరంతరం వెలుగుతున్నాయని, దీనిపై ఆరా తీస్తే, తర్డు వైరు లేకపోవడమే దీనికి కారణంగా గుర్తించామన్నారు. దీనివల్ల గత నాలుగు సంవత్సరాలుగా మున్సిపాలిటీ ఆదాయం వృధా అవ్వడమే కాక, విద్యుత్ కూడా వృధా అవుతుందన్నారు. అధికారులు తక్షణమే దీనిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో లంక వీర పాత్రుడు, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి మారిశెట్టి రాజా, రూరల్ అధ్యక్షుడు మోపాడ చిరంజీవి, కిరణ్, నాని, గూడెపు తాతబాబు, బైన మురళి, కృష్ణ, గణేష్, కర్రి సంతోష్, చొప్ప నానాజీ, సేనాపతి నాయుడు, చల్ల చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న ప్రిన్సిపల్ కోటేశ్వరరావు

గొలుగొండ మేజర్ న్యూస్: ఈనెల 28 29 తేదీల్లో విజయవాడ కేబీఎన్ డిగ్రీ కళాశాలలో జరిగిన ఆరవ ప్రపంచ తెలుగు మహాసభల్లో పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకోవడం



జరిగిందని బి ఆర్ అంబేద్కర్ గొలుగొండ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ కోటేశ్వరరావు తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ 29న జరిగిన కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వానం అందరం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో అంతర్జాలం ఉపయోగంలో యువత పెడతావా పడుతున్న అంశంపై ప్రసంగించడం జరిగిందన్నారు. దీంతో ప్రపంచ తెలుగు రచయితల సంఘం అధ్యక్షుడు మంగలి బుద్ధ ప్రసాద్, తెలుగు భాష అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, ప్రముఖ కథా రచయిత కొలక వారి ఇనాక్ సమక్షంలో సాంస్కృతిక మరియు సినిమా ఫోటోగ్రఫీ శాఖ మంత్రి కందులు దుర్గేష్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని జ్ఞాపకను అందజేయడం జరిగిందన్నారు. ఇలాంటి సందర్భం జీవితంలో మధురమైన జ్ఞాపకంగా గుర్తుంటుందని ఆయన అన్నారు రాష్ట్ర ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిపి విజయవంతం చేసిన ఈ సభలో ఎంతోమంది రచయితలు కళాకారులు వక్తలు స్ఫూర్తి కలిగించడం తెలుగు జాతికి ఎంతో గర్వకారణం అని భావిస్తున్నట్లు తెలిపారు ఇలాంటి మహాసభలకు తనకు ఆహ్వానం పలికిన నిర్వహణకు పెద్దలకు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కోటేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సబ్ జైలును సందర్శించిన న్యాయమూర్తి షియాజ్ ఖాన్

నర్సీపట్నం , డిసెంబర్ 30, మేజర్ న్యూస్ : నర్సీపట్నం సివిల్ జడ్జ్ ( సీనియర్ డివిజన్ )పి షియాజ్ ఖాన్ సోమవారం నర్సీపట్నం సబ్ జైలును సందర్శించారు. ఖైదీలతో మాట్లాడి వారి ప్రవర్తనలో పరివర్తన రావాలని తెలిపారు. చేసిన తప్పు పునరావృతం కాకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈరోజు ఖైదీలుగా మారడానికి చేసిన పొరపాటు ఒక్కసారి




జ్ఞాపకం తెచ్చుకొని తప్పును సరిదిద్దుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరికి కుటుంబం ఉంటుందని వారిని దృష్టిలో పెట్టుకొని తప్పుచేసి జైలు శిక్ష అనుభవించవద్దని కోరారు ఈ కార్యక్రమంలో సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) ఎస్ మధుసూదనరావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎన్ రోహిత్, జైల్ విజిటింగ్ లాయర్ ఎం గోవర్ధనగిరి పాల్గొన్నారు.

### మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంతాప దినాలు కారణంగా

# నూతన సంవత్సర వేడుకలకు ఏపీ స్పీకర్ అయ్యన్న దూరం



నర్సీపట్నం, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ : భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈనెల 26 నుండి, వచ్చే ఏడాది జనవరి 1 వరకు సంతాప దినాలుగా ప్రకటించాయి. ఏపీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆర్థికవేత్త, మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి దురదృష్టకరమన్నారు. 2025 నూతన సంవత్సర వేడుకలకు తాను దూరంగా ఉంటున్నట్లు తెలిపారు. జనవరి 1 న నూతన సంవత్సరం సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, అధికారులు ఎవరూ తనను వ్యక్తిగతంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపవద్దని ఆయన కోరారు.

### సీతానగరం జిల్లా పరిషత్ పాఠశాలలో

# సైన్స్ ఫేర్ పోటీలు.!

## విజేతలకు బహుమతులు అందజేసిన ఎంఈఓ 2 ఎం వి రమణ!



సీతానగరం డిసెంబర్ 30 మేజర్ న్యూస్ : మండల విద్యాశాఖ అధికారీ ఎం వి రమణ ఆధ్వర్యంలో సీతానగరం జిల్లా పరిషత్ పాఠశాలలో మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన పోటీలు సోమవారం నిర్వహించారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శన పోటీలకు 6 ఉన్నత పాఠశాలలతో పాటు సోషల్ వెల్ఫేర్ పాఠశాల. కస్తూర్బా గాంధీ పాఠశాల. ఏపీ .టీ డబ్ల్యూ .అర్ స్కూల్ ఆఫ్ ఎక్సేంజ్ పాఠశాలల. సోషల్ వెల్ఫేర్ పాఠశాలతో కలిపి మొత్తం తొమ్మిది పాఠశాలలో 40 మంది విద్యార్థులు పాల్గొని వాళ్లు యొక్క వైజ్ఞానిక ప్రదర్శనలు ఈ కార్యక్రమంలో ప్రదర్శించారు. ఇందులో ఉపాధ్యాయుల విభాగంలో నిడగల్లు జిల్లా పరిషత్ పాఠశాల . విద్యార్థుల గ్రూపు విభాగము జోగింపేట స్థానంలో సోషల్ వెల్ఫేర్ పాఠశాల . విద్యార్థుల వ్యక్తిగత విభాగంలో గాదెలవలస జిల్లా పరిషత్ పాఠశాల విజేతలుగా నిలిచారు అలాగే కిజ్ పోటీలకు సంబంధించి 16 మంది పాల్గొనగా కే ప్రవీణ్ కుమార్ నిడగల్లు జిల్లా పరిషత్ పాఠశాల. జి నితీష్ బూర్జ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి కిజ్ పోటీలకు అర్హత సాధించారు. విజేతులకు మండల విద్యాశాఖ అధికారి 2 ఎం వి రమణ బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలలో ఉపాధ్యాయులు. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లారీ నుండి జారిపడి క్లీనర్ మృతి

చీపురుపల్లి డిసెంబర్ 30 మేజర్ న్యూస్: మండలంలోని కర్లాం వెంకటరమణ పౌల్ట్రీ ఫార్మ్ లో ఈనెల 25న జరిగిన లారీ ప్రమాదంలో అదే లారీలో పనిచేస్తున్న క్లీనర్ డి రమణ (36 ) చికిత్స పొందుతూ ఈనెల 29న మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న హెచ్ సి రమణ అందించిన వివరాల ఇలా వున్నాయి. జిల్లాలోని సాలూరు ప్రాంతానికి చెందిన దువ్వు రమణ ఏపీ 39 టీఎస్ 4478 నెంబర్ గల లారీలో క్లీనర్ గా పనిచేస్తున్నాడు. ఈనెల 25న కర్లంలోని కోళ్ల ఫారం వద్దకు కోళ్లకు అవసరమైన దానాను లారీ లోడుతో తీసుకొని వచ్చారు. లారీలు ఉన్న లోడ్ ని దింపే ప్రక్రియలో భాగంగా రమణ లారీ పైభాగం నుండి కట్లు విప్పే ప్రయత్నంలో ప్రమాదవశాత్తు లారీ మీద నుండి జారీ కింద పడ్డాడు. ఈ ప్రమాదంలో రమణ తలకు తీవ్ర గాయం కావడంతో చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి ప్రథమ చికిత్స నిమిత్తం తరలించారు. పరిస్థితి విషమించడంతో అక్కడినుండి విజయనగరం కేంద్ర ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేశారు. అప్పటికి పరిస్థితి మెరుగు పడకపోవడంతో విశాఖపట్నంలోని షీలానగర్ ఓ ప్రైవేట్ ఆసుపత్రికి మెరుగైన చికిత్స కోసం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఈనెల 29న రమణ మృతి చెందాడు. ఈ మేరకు హెచ్ సి రమణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



### యువ భారత్ భీమిలి శాఖ ఆధ్వర్యంలో

# మోటివేషన్ క్లాస్సేస్

భీమునిపట్నం, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ : జిల్లా పరిషత్.హైస్కూలు భోగాపురం, ఏ. పి. మోడల్ హైస్కూల్ మరియు కె.జి .బి .వి స్కూల్ నందు "యువ భారత్" భీమిలి శాఖ వారి ఆధ్వర్యంలో "మోటివేషన్ క్లాస్లు" జరజాపు సురేష్ కుమార్ 9,10 వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్, హెల్త్ టిప్స్, కెరీర్ గైడెన్స్






క్లాసులు నిర్వహించడమైనది పబ్లిక్ ఎగ్జామ్స్ కు ఏ విధంగా ప్రిపేర్ అవ్వాలి తదితర అంశాలపై అవగాహన కోసం విద్యార్థిని విద్యార్థులు కు సదస్సు నిర్వహించడమైనది హైదరాబాద్ నుంచి వచ్చిన "జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలో చీఫ్ ఎడ్వైజర్ అయిన సురేష్ కుమార్ గత రెండు సంవత్సరాలుగా ఈ అవగాహన సదస్సు నిర్వహించుచున్నారు ఆయా హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీమతి బి. అరుణ మేడం(కె. జి. బి. వి.) శ్రీమతి పార్వతి మేడం ( ఏ. పి.మోడల్ హైస్కూల్) శ్రీ శ్రీనివాస్ హైస్కూల్) పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యంతో పరీక్ష పే చర్చ సమావేశం

భీమునిపట్నం, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల విద్యాశాఖాధికారిణి1 ఎం. శివరాణి ఆధ్వర్యంలో ఎం.పి.పి దంతులూరి వాసు రాజు అధ్యక్షతన మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు పరీక్ష పే చర్చ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పరీక్షా పే చర్చ కార్యక్రమం లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేట్ పాఠశాలలు కూడా ఇందులో పాల్గొనాలని ఎం.పి.పి వాసురాజు సూచించారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలో దీనిపై మండల విద్యాశాఖాధికారుణులు శివరాణి, జయప్రదలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, స్థానికులకు విద్యార్థులకు అవగాహన కలిగించారని తెలియజేశారు.జిల్లా నోడల్ అధికారులుగా డైట్ సీనియర్ అధ్యాపకులు ఎల్. సుధాకర్, జి.జి.ఎస్. నాగేశ్వరరావు, మండల నోడల్ అధికారిగా చిట్టివలస ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి. మురళీమోహన్ నియమితులయ్యారని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు రేలపట్ల ఆసక్తి పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేట్ పాఠశాలలు కూడా క్రీడలకు ప్రాధాన్యత నివ్వాలని సూచించారు. నీటి వసతి, స్పీడ్ బ్రేకర్లు తదితర ఏమైనా అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. డైట్ సీనియర్ అధ్యాపకులు జి.నాగేశ్వరావు,ఎల్. సుధాకర్ మాట్లాడుతూ పరీక్షా పే చర్చ పై సందేహ నివృత్తి చేశారు. ఎం.ఈ. ఓ.- 1 శివరాణి మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలన్నింటిలోనూ ప్రైవేట్ పాఠశాలలు కూడా భాగస్వాములు కావాలని తెలియజేశారు. మండల విద్యాశాఖ అధికారిణి -2 అట్టాడ జయప్రద మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతతో నిర్వర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పాల్గొన్నారు.




# ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా విడుదల

## ఎమ్మార్వో అజూ రఫీ జాన్.!




మెరకముడిదాం డిసెంబర్ 30 మేజర్ న్యూస్. సోమవారం ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాను మండల రెవెన్యూ అధికారి అజూ రఫీ జాన్ విడుదల చేశారు. విడుదల చేసిన ఓటర్ల జాబితాను నోటీసు బోర్డులో అతికించారు. ఈయనతో పాటు మండల డిప్యూటీ తహసీల్దార్ భాస్కరరావు ఉన్నారు.

# సమ్మేటివ్-1 పరీక్షల నిర్వహణను, స్టార్ ర్యాంకింగ్‌ను పరిశీలించిన మండల విద్యాశాఖాధికారిణి అట్టాడ జయప్రదం

తగరపువలస, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ : స్థానిక ఒకటవ వార్డు, జి వి యం సి ప్రాథమిక పాఠశాల, బంగ్లామెట్టను మండల విద్యాశాఖాధికారిణి అట్టాడ జయప్రద సందర్శించారు. ఈ సందర్భంగా ఈరోజు నుండి ప్రాథమిక పాఠశాలలకు ప్రారంభమైన సమ్మేటివ్ -1 తెలుగు పరీక్షా నిర్వహణ ను పరిశీలించి సంతృప్తిని వ్యక్తపరిచారు. ఇటీవల విద్యాశాఖ ప్రతి



పాఠశాలకు స్టార్ ర్యాంకింగ్ ను ప్రకటించిందని బంగ్లామెట్ట పాఠశాలకు స్టార్ ర్యాంకింగ్ ఎలా డౌన్లోడ్ చేయాలో ఉపాధ్యాయులకు తెలియజేశారు. ఓవరాల్ గా 3 స్టార్ వచ్చిందని ఇంకా బాగా పెర్ఫార్మన్స్ చూపించి ఫైవ్ స్టార్ కు తీసుకు రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. లెర్నింగ్ అవుట్ కమ్స్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ లో మంచి ప్రతిభ చూపించాలని సూచించారు. తరగతుల వారీగా ఉపాధ్యాయుల డైరీలు, టీచింగ్ నోట్స్, లెసన్ ప్లాన్స్, బోధనాభ్యసన సామాగ్రిని పరిశీలించారు. టాయిలెట్స్, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. బడి బయట పిల్లలు ఉండకుండా చూడాలన్నారు. ప్రతి ఒక్కరూ చదవాలని, వెనుకబడిన పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు, ఉపాధ్యాయులు నరహరిశెట్టి రమేష్, బుగత మల్లిక, ఈగల సంజీవి, పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ షేక్ షర్మిల తదితరులు పాల్గొన్నారు.

# గత వైసిపి ప్రభుత్వంలో రైతులకు అన్యాయం

## మండల టిడిపి అధ్యక్షుడు దొడ్డి శ్రీను

మునగపాక మేజర్ న్యూస్ డిసెంబర్ 30 : మండలంలో తోటాడ గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆదేశాల మేరకు. తోటాడ గ్రామపంచాయతీలో రెవెన్యూ సదస్సులకు. పాల్గొన్న మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ. గత వైసిపి ప్రభుత్వం . వలన ప్రజలు చాలా భూములను. అప్పటి ముఖ్యమంత్రి భూములుగా వారి ఫోటోలు. వారు పేర్లతో. సర్వే రాళ్లు. వేసి ఎన్నో దుర్మార్గ పనులు చేశారు. భూములు సర్వేలు విషయంలో. ఎన్నో రికార్డుల తారుమారు చేసి వైసిపి కార్యకర్తలు లబ్ధి పొందారు అనేక రకమైన సమస్యలపై రైతులు ఇబ్బందులు గురి చేశారు. ఇవన్నీ రెవిన్యూ రికార్డులు సరి చేయడానికి. ముఖ్యమంత్రి. నారా చంద్రబాబునాయుడు ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతులు రికార్డులు సరిచేయాలని. ముఖ్య ఉద్దేశంతో వారి గ్రామాల్లో రైతులు వద్దకు తాసిల్దారు బృందం పంపించి. రెవెన్యూ సదస్సులు నిర్వహించడం. ద్వారా రైతులు కు రెవెన్యూ ఇబ్బందులు తొలగుతాయని. రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమం ద్వారా రైతులు చాలా ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ ఎస్ ఆదిమహేశ్వరరావు . రిసర్వే డిటి పడాల్ , వీఆర్వో కన్నారావు,తోటాడ గ్రామ సర్పంచ్. దొడ్డి మంగ వేణి కోటేశ్వరరావు. ఎంపీటీసీ సభ్యురాలు కాండ్రేగుల జయలక్ష్మి . జనసేన నాయకులు. ఆళ్ల వెంకటేష్. గొన్నబత్తుల కుమార్. తదుతరి కూటమి నాయకులు పాల్గొన్నారు.




# గుల్లేపల్లి నీటి సంఘం అధ్యక్షుడు తంగేటి ముత్యాలు ఎమ్మెల్యే బండారుకు వినతి

### - మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే బండారును కలిసిన గుల్లేపల్లి బృందం



కే కోటపాడు, డిసెంబర్ 30 (మేజర్ న్యూస్): అనకాపల్లి జిల్లా కే కోటపాడు మండలం గుల్లేపల్లి గ్రామ నీటి సంఘం అధ్యక్షులు తంగేటి ముత్యాలు( శ్రీను) మాడుగుల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి కలిసి సమస్యలపై తెలిపారు. అలాగే ఆ గ్రామ టిడిపి బృందం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తంగేటి శ్రీను మాట్లాడుతూ, ఎమ్మెల్యే ని కలిసి సమస్యలపై వినతిని అందించామని, దానికి ఆయన సానుకూలంగా స్పందించారని చెప్పారు. తనకు నీటి సంఘం అధ్యక్షునిగా అవకాశం ఇచ్చిన బండారు సత్యనారాయణమూర్తికి ధన్యవాదాలు తెలియ చేశానని అన్నారు.అదే విధంగా మాకు ప్రధానంగా ఉన్న రోడ్లు సమస్య ఆయన దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది.. మాకు గ్రావెల్ రోడ్లు మంజూరు చేయాలని కోరామన్నారు. చుక్క ఈశ్వరరావు, గొర్ల దేముడు చుక్క పెంటయ్య, గంట రమణ, రమణ తదితరులు పాల్గొనడం జరిగింది.

# నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు : ఎస్ ఐ

చీపురుపల్లి డిసెంబర్ 30 మేజర్ న్యూస్: నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా 31 రాత్రి నిబంధనలను అతిక్రమించి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఎల్ దామోదర్ రావు స్పష్టం చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పోలీసుల తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన, ట్రిపుల్ డ్రైవింగ్ జరిపిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని దామోదర్ రావు అన్నారు. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని ఆయన సూచించారు. పట్టణంలోని ప్రధాన కూడలిలో పోలీసుల గస్తీని ఏర్పాటు చేశామన్నారు. ప్రత్యేకించి మైనర్లు వాహనాలు నడిపితే వారి పై చర్యలు తీసుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. వేడుకల సందర్భంగా బహిరంగంగా మద్యం సేవించిన వారిని కూడా అదుపులోకి తీసుకుంటామని ఎస్ఐ స్పష్టం చేశారు.




### చాంబర్ ఆఫ్ కామర్స్ ఉమ్మడి జిల్లాల కార్యదర్శిగా

# సుతాపల్లి శ్రావణ్ నియామకం

నర్సీపట్నం డిసెంబర్ 30 మేజర్ న్యూస్,,: నర్సీపట్నం కి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త సుతాపల్లి శ్రావణ్ ను విశాఖపట్నం ఉమ్మడి జిల్లాల ఏపీ ఫెడరేషన్ ఆఫ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ కు కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు వక్కలగడ్డ భాస్కరరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా చాంబర్ ఆఫ్ కామర్స్ కు కార్యదర్శిగా ఎన్నికైన సుతాపల్లి శ్రావణ్ మాట్లాడుతూ చాంబర్ ఆఫ్ కామర్స్ తరపున రాష్ట్రంలో జరుగుతున్న వ్యాపార లావాదేవీలు గురించి పరిస్థితుల గురించి ప్రభుత్వానికి వివరించడానికి అవకాశం ఏర్పడిందని. తెలిపారు. విజయవాడలో రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు ఈ అవకాశం కల్పించారని వారికి అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. వర్తకులకు ఎటువంటి అవసరం ఉన్న పూర్తిస్థాయి సహకారాలు అందిస్తానని వర్తకులు తరఫున నిలబడతానని ఆయన హామీ ఇచ్చారు.



# బంటుపల్లి కల్లాలులో జాతీయ తనిఖీ గ్రామ సభ

ఆనందపురం డిసెంబర్ 30 మేజర్ న్యూస్ :అనందపురం మండలం బంటుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో సోమవారం మహాత్మా గాంధీ



జాతీయ ఉపాధి హామీ పథకం లో భాగంగా సామాజిక గ్రామ తనిఖీ నిర్వహించారు. ఉపాధి హామీ పథకం అధికారి ఎస్ ఆర్ పి నాగరాజు ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా జరుగుతున్న పనులపై సమీక్ష సమావేశం అలాగే పనిలో నాణ్యత, పనికి నగదు లావాదేవీలు అందుతున్నాయా లేదా అనే అంశాలపై ఉపాధి కూలీలతో చర్చించారు. 2022-2024 సంవత్సరానికి గాను సోషల్ ఆడిట్ చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక కార్యదర్శి షేక్ షమ్ము, నాయకులు కోన శ్రీనివాసరావు, చందక అప్పలరాజు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## ఇఫ్కో గాజువాక శాఖ కార్యాలయం ప్రారంభం

గాజువాక, మేజర్ న్యూస్: సమగ్ర రైతు సహకార సంస్థ ( ఇఫ్కో)గాజువాక శాఖ కార్యాలయం సోమవారం నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టి. డి. పి. అధ్యక్షులు,గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాస్ ప్రారంభించారు.ముఖ్య అతిధి గా హాజరైన పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ ఇఫ్కో సంస్థ రాష్ట్రము లో రైతులకు, మహిళలకు అనేక విధాలుగా సహకరిస్తుందని, మహిళాభివృది కి ఎంతో కృషి చేస్తుందని తెలియజేశారు. సంస్థ యొక్క సేవలను వినియోగించుకొని రైతులు, మహిళలు లబ్ది పొందాలని తెలియజేశారు. సంస్థ సిబ్బంది ని అభినందించారు. అనంతరం ఇఫ్కో నూతన సంవత్సర డైరీ ని ఆవిష్కరించారు. 300మంది స్వయం అభివృద్ధి సంఘ సభ్యులకు నిత్యావసర కిట్స్ ను పంపిణి చేసేరు. ఈ కార్యక్రమంలో ఇఫ్కో రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ విశాఖపట్నం లో ఇప్పటికి 20 వేల మహిళలకు మైక్రో లెండింగ్ ద్వారా నిత్యావసర కిట్స్ ని పంపిణి చేసామని సమీప భవిష్యత్ లో విశాఖపట్నం లో 2లక్షల మంది మహిళలకు ఆహార భద్రత, ఆరోగ్య భద్రత, ఆర్థిక భద్రత కల్పిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 71,87 వార్డ్ కార్పొరేటర్లు రాజనా రామారావు, బోండా జగన్, 70,71,87 వార్డ్స్ టి. డి. పి. ఇంచార్జ్, అధ్యక్షులు, ఇఫ్కో విశాఖపట్నం,అనకాపల్లి, శ్రీకాకుళం విజయనగరం, డిస్టిక్ ప్రాజెక్ట్ అధికారులు, డి. వి. యం. లు సునీత, దీప,ఇఫ్కో సిబ్బంది,మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ ఉండాలి



## జిల్లా ప్రోగ్రాం అధికారి

పార్వతీపురం రూరల్ డిసెంబర్ 30 ( మేజర్ న్యూస్): క్షేత్రస్థాయి ఆరోగ్య పర్యవేక్షణ నిరంతరం ఉండాలని వైద్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు అన్నారు. సోమవారం అయినా మండలంలోని ములగ,కవిటిభద్ర గ్రామాలను సందర్శించారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఆరోగ్య సర్వేలు ఏ మేర పూర్తి చేసారని వైద్య సిబ్బందిని ఆరా తీసి సంబంధిత రికార్డులను తనికీ చేశారు.ములగ ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు అందుతున్న తీరును ఆరోగ్య కార్య క్రమాల అమలుపై పరిశీలించారు. ఈ సంజీవని వైద్య సేవలు ఏ మేరకు నిర్వహిస్తున్నారో అంతర్జాలములో పరిశీలించి తగు సూచనలు చేశారు. రోగుల ఆరోగ్య తనిఖీల రికార్డులు పరిశీలించి ప్రతీ రోజూ ఎంతమందికి వైద్య పరీక్షలు చేపడుతున్నారు ఆ వివరాలు చేశారు.అనారోగ్య సమస్యలను స్పష్టంగా నమోదు చేయాలని ఆదేశించారు.కేంద్రములోని మందుల లభ్యత,వాటి కాలపరిమితి పరిశీలించారు.మందుల వినియోగం స్టాక్ వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు.ఎనిమియా యాక్షన్ కమిటీ లో మెంబెర్స్ ఏవిధమైన భాద్యత వహిస్తున్నారు, కార్యాచరణ గురించి అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ బాలింతలు,కిషోర బాలికల రక్త హీనతపై మరింత శ్రద్ధ కనబర్చాలని ఆదేశించారు. అనంతరం డాక్టర్ జగన్మోహన్ కవిటిభద్ర కెజిబివీ హాస్టల్ లో ప్రిన్సిపాల్,వైద్య సిబ్బంది తో సమీక్షించి విద్యార్థుల ఆరోగ్య స్థితి, స్క్రీనింగ్ వివరాలు రికార్డులో పరిశీలించారు.హిమోగ్లోబిన్ శాతం కొంత తక్కువగా గుర్తించిన విద్యార్థులతో మాట్లాడి ప్రతీ రోజూ ఐరన్ మాత్రలు వెయిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.సిక్ రిజిస్టర్ తనిఖీ చేశారు

# వినికిడి లోపం రోగుల ప్రత్యేక శిబిరానికి విశేష స్పందన

**సంక్రాంతి వరకు ఉచిత శిబిరం పొడిగింపు - జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రశాంతి**






నర్సీపట్నం, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ : వినికిడి లోపంతో బాధపడుతున్న రోగులను దృష్టిలో పెట్టుకొని వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించే ప్రత్యేక వైద్య శిబిరాన్ని నర్సీపట్నంలో సోమవారం నిర్వహించారు. వినికిడి యంత్రాలు అవసరమైన వారికి దీన దయాళ్ శ్రవణ్ ఫౌండేషన్ సహకారంతో వినికిడి పరికరాలు ఉచితంగా అందించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ శిబిరాన్ని జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రశాంతితో కలిసి నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుధా శారద ప్రారంభించారు. కమిషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, మరియు స్టేట్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆదేశాలతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, మరియు జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉచిత పరీక్ష కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. 520 మంది వినికిడి లోపంతో బాధపడే రోగులు ఈ శిబిరానికి హాజరయ్యారు. ఉదయం 8 గంటల నుండే రోగులు టోకెన్ల కోసం బారులు తీరారు. విశాఖ, అనకాపల్లి, నర్సీపట్నం వైద్యులు రోగులను పరీక్షించారు. రోగుల తాకిడి అధికంగా ఉండడంతో 120 మందికి మాత్రమే ఉచిత పరీక్షలు నిర్వహించి మిగిలిన రోగులకు రోజుకు 40 మంది చొప్పున తిరిగి పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రశాంతి తెలిపారు. ఈ ఉచిత శిబిరం సంక్రాంతి వరకు కొనసాగుతుందని అధికారుల నుండి అనుమతి తీసుకున్నామని ఆమె వెల్లడించారు. సోమవారం ఉచిత పరీక్షలు ఉచిత వినికటి పరికరాలు. మందులు అందజేశామని తెలిపారు .

వైద్య శిబిరంల 120 మంది రోగులను పరీక్షించి వినికిడి లోపం ఉన్న 40 మందికి దీన దయాల్ శ్రవణ్ ఫౌండేషన్ ద్వారా వినికిడి యంత్రాలు అందజేస్తామని ఆమె తెలిపారు. వారి సహకారంతో రానున్న రోజుల్లో మరింత మందికి వినికిడి యంత్రాలు అందజేయనున్నామన్నారు. ఇంత భారీ ఎత్తున స్పందన లభిస్తుందని ఊహించలేదని, స్పందన ఎక్కువగా ఉండడంతో పై అధికారులతో మాట్లాడి సంక్రాంతి వరకు ఉచిత పరీక్షలు కొనసాగించడానికి నిర్ణయించామన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన అందరికీ డాక్టర్ ప్రశాంతి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసన్న, డాక్టర్ కనకలక్ష్మి, డాక్టర్ క్రాంతి, డాక్టర్ పృథ్వి, డాక్టర్ కీర్తి, డాక్టర్ ధనుంజయ , డాక్టర్ ప్రసన్న, డాక్టర్ మస్తాన్ వల్లి తదితరులు పాల్గొన్నారు.

# కొత్త సంవత్సర వేడుకల ఖర్చు పేద విద్యార్థులకు కోసం వెచ్చించండి : ఎంఎల్ఏ

చీపురుపల్లి డిసెంబర్ 30 మేజర్ న్యూస్: కొత్త సంవత్సర వేడుకలకు చేసే ఖర్చులను పేద విద్యార్థుల కోసం వెచ్చించాలని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకటరావు పిలుపునిచ్చారు. నూతన సంవత్సర వేడుకలను సంప్రదాయబద్ధంగా నిర్వహించుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో జరగబోయే నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా తనను కలిసేందుకు, శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే అభిమానులు, ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పూల బొకేలు, గజమాలలు, పూల దండలు, దుశ్శాలువలు తీసుకురావద్దని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ



సభ్యులకు, కూటమి నాయకులకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు ఆయన ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. గరివిడి కె ఏ ఆర్ కల్యాణ మండపం నందు బుధవారం ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 1:30 వరకు అందుబాటులో వుంటున్నట్టు తెలిపారు. నిండు మనస్సుతో, అభిమానంతో శుభాకాంక్షలు చాలు అని కళా వెంకటరావు పేర్కొన్నారు.బొకేలు, పూల మాలలు, దుశ్శాలువలు తెచ్చే వారు అదే ఖర్చుతో చదువుకునే పేద విద్యార్థులకు ఉపయోగపడే విధంగా పుస్తకాలు, పెన్నులు అందించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# కష్టాన్ని ప్రజలు గుర్తించలేదు అన్న బాధ 2024 లో వెంటాడింది

## మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ



రావికమతం డిసెంబర్ 30 మేజర్ న్యూస్ : 2024 సంవత్సరం తో పాటు ఐదేళ్ల పదవీకాలంలో నిరంతరం నియోజకవర్గ అభివృద్ధికి రేయంబవళ్ళు చేసిన పనిని ప్రజలు గుర్తించలేదని మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆవేదన వ్యక్తం చేశారు. నేటి దినపత్రిక సూర్యతో ఆయన సోమవారం మాట్లాడేరు. తన పదవీకాలంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రాధాన్యత అయిన సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా అర్హులు అందరికీ మంజూరు చేయించారన్నారు. మరొకవైపు అభివృద్ధిని కూడ పరుగులు పెట్టించానన్నారు. దీనిలో భాగంగా షుగర్ ఫ్యాక్టరీ గ్రాంట్ రూపంలో 89 కోట్లు మంజూరు చేయించానని, టిటిడి శ్రీవాణి పథకంలో 158 దేవాలయాలు ఆధునికరణకు నిధులు మంజూరు చేయించానని చెప్పారు . జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా 150 కోట్ల నిధులు తో ఇంటింటి కొళాయిలు ఏర్పాటు చేశానన్నారు. నాడు నేడు, సచివాలయలకు నూతన భవనాలు, రహదారుల నిర్మాణానికి ఐదేళ్లలో నియోజకవర్గంలో 1500 కోట్ల పైగా నిధులు మంజూరు చేయించానని వివరించారు. అయినప్పటికీ తన కష్టాన్ని, కృషిని ప్రజలు గుర్తించలేదని కన్నీటి పర్యంతమయ్యారు. 2024 సంవత్సరం తన జీవితంలో చీకటి సంవత్సరంగా మిగిలిపోనున్నదని వ్యాఖ్యానించారు.

# క్రీడా స్ఫూర్తి కలిగి ఉండాలి

**గోవిందపురంలో క్రీడా పోటీలు**

**నియోజకవర్గస్థాయి గ్రిక్స్ పోటీలను ప్రారంభించిన ఎంఎల్ఏ శిరీష**

పలాస డిసెంబర్ 30 మేజర్ న్యూస్: క్రీడా స్ఫూర్తి ప్రతీ ఒక్క విద్యార్థిలోను కలిగి ఉండాలని పలాస నియోజకవర్గ శాసనసభ్యులు గౌతు శిరీష కోరారు.సోమవారం నియోజవర్గ స్థాయి క్రీడా (గ్రిక్స్)పోటీలను ఎంఎల్ఏ గౌతు శిరీష ప్రారంభించారు.పలాస నియోజకవర్గం వజ్రపుకొత్తూరు మండలం గోవిందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు మరియు రాష్ట్ర అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు, వజ్రపుకొత్తూరు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కర్ని రమణ తో కలిసి క్రీడా పోటీలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ శ్రీకాకుళం




ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 14,17 బాలబాలికల నియోజవర్గ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ శిరీష మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలలో ఆసక్తి కనబరిచి రాణించాలని కోరారు. క్రీడల వల్ల శరీరానికి కావలసిన వ్యాయామం, ఆరోగ్యం,దృఢంగా ఏర్పడుతాయని వివరించారు.ఈ కార్యక్రమంలో వజ్రపుకొత్తూరు మండల టీడీపీ నాయకులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### నర్సీపట్నం విద్యుత్ శాఖ కార్యాలయంలో

# తాచుపాము కలకలం

నర్సీపట్నం డిసెంబర్ 30 మేజర్ న్యూస్: నర్సీపట్నం మున్సిపాలిటీ పెదబొడ్డేపల్లిలో గల విద్యుత్ శాఖ ప్రధాన కార్యాలయంలో సోమవారం సాయంత్రం తాచు పాము కలకలం రేపింది. నేరుగా కార్యాలయంలోకి




చొరబడ్డ పాము కాసేపు హల్ చల్ చేసింది. దీంతో విద్యుత్ సిబ్బంది తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సుమారు 6 అడుగుల పొడవు ఉన్న ఈ పాము కార్యాలయంలోకి రావడంతో అందరూ ఒక్కసారిగా షాక్ అయ్యారు డైరెక్ట్ గా కార్యాలయంలోకి తాచుపాము చొరబడడంతో ప్రమాదం తప్పిందని ఏడిఈ త్రినాథ్ తెలిపారు. సిబ్బంది దాన్ని హతమార్చడంతో ఊపిరి పీల్చుకున్నారు.

### ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో

# జోరుగా టిడిపి సభ్యత్వ నమోదు

అనందపురం డిసెంబర్ 30 మేజన్ న్యూస్ :రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు పిలుపు మేరకు ఆనందపురం మండలంలో బంటుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఆకుల వారి కల్లాలు, కాలనీ, తెలుగుదేశం పార్టీ భీమిలి నియోజవర్గం నాయకులు బంటుపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, కార్యకర్తలకు నాయకులకు తెలుగుదేశం పార్టీ అండగా వారి కుటుంబానికి తోడుగా ప్రమాద బీమా పాలసీను నాయకులు కార్యకర్తలతో చేయించారు



ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బంటుపల్లి గోవిందరావు, మీసాల శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయంలో హెూమం

ఆరిలోవ, డిసెంబర్ 30 (మేజర్ న్యూస్): జీవీఎంసీ 9వ వార్డు సంజయ్ గాంధీ కాలనీ శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయంలో అమావాస్య ను పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులతో



వేదమంత్రాల మధ్య హెూమం నిర్వహించారు. రానున్న నూతన సంవత్సరం లో గ్రామ ప్రజలందరూ అమ్మవారి ఆశీస్సులతో అష్ట ఐశ్వర్యల తో ఆనందంగా గడపాలని ఈ హెూమం నిర్వహించారు. అమ్మవారి హెూమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ గాఎస్.రమేష్.

సీతానగరం /పార్వతీపురం డిసెంబర్ 30 మేజర్ న్యూస్ ....సాధారణ బదిలీల్లో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ గా ఎస్.రమేష్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి, పూల మొక్కను అందజేశారు.



## కరస్పాండెంట్ కోర్స్ డిగ్రీ ఫైనల్ లో శతశాతం ఉత్తీర్ణత



రావికమతం డిసెంబర్ 30 మేజర్ న్యూస్ : మండల కేంద్రం నవోదయ పబ్లిక్ స్కూల్ నుంచి కరస్పాండెంట్ కోర్స్ ద్వారా డిగ్రీ ఫైనల్ పరీక్షకు పంపిన విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణులయ్యారని కరస్పాండెంట్ చంద్రశేఖర్ పట్నాయక్ తెలిపారు. వివిధ కారణాల వలన పదవ తరగతి చదువు నిలిపివేసిన విద్యార్థులను డిగ్రీ కరస్పాండెంట్ కోర్సులో శిక్షణ ఇచ్చి ప్రతి ఏటా ఆంధ్ర యూనివర్సిటీ కి పరీక్షలకు పంపుతున్నామని ఆయన తెలిపారు ఈ ఏడాది 147 మందిని తమ స్కూల్ నుంచి ఆంధ్ర యూనివర్సిటీ కి డిగ్రీకి ఫైనల్ పరీక్షలకు పంపిమని చెప్పారు . ఈనెల 26న విడుదలైన పరీక్ష ఫలితాల్లో 147 మంది కూడా ఉత్తీర్ణులయ్యారని ఆయన తెలిపారు.

## ఎస్పీ చేతుల మీద ప్రశంస పత్రం అందుకున్న కానిస్టేబుల్ యందవ నరేష్




సీతానగరం డిసెంబర్ 30 మేజర్ న్యూస్... పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ అయిన యందవ నరేష్ కు విధి నిర్వహణ లో (దొంగిలించబడిన సొత్తును భాదితులుకి అందజేయుట) లో ప్రతిభ చూపినందుకు గాను జిల్లా ఎస్పీ ప్రసంశాపత్రాలు అందజేసి అభినందించారు.

## రోడ్డు కి ఇరువైపులా తుప్పలు తొలగింపు



పరవాడ , డిసెంబర్ 30, మేజర్ న్యూస్: మండలంలో గల కలపాక పంచాయతీ పరిధిలో గల రహదారికి ఇరువైపులా గల తుప్పలు మరియు స్మశాన వాటికలో గల తుప్పలు, ముళ్లపొదలను సోమవారం సర్పంచ్ బోండా కనకారావు ఆధ్వర్యంలో తొలిగించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి త్రినాథ్ మరియు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి సైన్స్ ప్రదర్శన

### డిప్యూటీ డిఈవో మోహన్ రావు



మెంటాడ: డిసెంబర్ 30 మేజర్ న్యూస్: మండల కేంద్రంలో గల మెంటాడ ఏపీ మోడల్ స్కూల్ పాఠశాలలో సోమవారం నాడు మండల స్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బొబ్బిలి డిప్యూటీ డీఈవో మోహన్ రావు హాజరయ్యారు.అయన మాట్లాడుతూ ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనల వలన విద్యార్థులలో నైపుణ్య స్థాయిని గుర్తించవచ్చుని, అలాగే ఆలోచన విధానాలను పెంపొందించొచ్చని అన్నారు. మండలంలోని వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను పరిశీలించి, వాటి పని తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రథమ బహుమతులు పొందిన ఉపాధ్యాయులకు విద్యార్థులకు డిఈవో మోహన్ రావు బహుమతుల అందజేశారు. కార్యక్రమంలో మండల ఎంఈఓ శివ వర్మ, ప్రిన్సిపల్స్, మోహన్ రావు ప్రాధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

# అనకాపల్లి కలెక్టరేట్ లో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**పిజిఆర్ఎస్ లో ఫిర్యాదు చేసిన తనకు న్యాయం జరగదలేదని అంటూ పురుగుల మందు తాగి కలెక్టర్ కు వినతిపత్రం**

**- ప్రజల్లో సన్నగిల్లుతున్న పిజీ ఆర్ఎస్ లో ఫిర్యాదులపై నమ్మకం**

అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 30 మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో తనకి కలిగిన నష్టంపై ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోకపోవడంపై తీవ్ర మనస్థాపంతో మరోమారు కలెక్టర్ కు వినతిపత్రం అందిద్దామని అంటూ కలెక్టర్ కార్యాలయానికి పురుగుల మందు తాగి వచ్చిన వ్యక్తి కలెక్టర్ ఎదుటే అస్వస్థతకు గురైన సంఘటన సోమవారం అనకాపల్లి కలెక్టర్ కార్యాలయంలో చోటుచేసుకుంది. అనకాపల్లి జిల్లా మాకవరపాలెం మండలం తూటిపాల గ్రామానికి చెందిన అనిమిరెడ్డి రమణ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో కారణంగా తన ఇల్లు దగ్ధమైందని తనకు నష్ట పరిహారం ఇప్పించమని అధికారులకు దరఖాస్తులు చేయగా వీటిపై అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో గతంలో పి జి ఆర్ ఎస్ లో కూడా ఫిర్యాదు చేశారని అయినప్పటికీ తన సమస్య పరిష్కారం కాకపోవడంతో మనస్థాపానికి గురై పురుగుల మందు సేవించానని హాస్పిటల్ లో చికిత్స అనంతరం బాధితుడు వాపోతున్నాడు. మాకవరపాలెం మండలం తూటిపాలలో కొంతకాలం క్రితం ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో దగ్ధం కావడం ఇటీవల తల్లిదండ్రులు మృతి చెందడంతో తీవ్ర బాధతో ఉన్న బాధితుడు రమణ తాను ఎన్నిసార్లు అధికారులు కలెక్టర్ కార్యాలయానికి తిరిగిన తనకు నష్టపరిహారం ఇవ్వడం లేదని, తన న్యాయం జరగటం లేదని అంటూ ఆందోళన చెంది పురుగుల మందు సేవించి జిల్లా కలెక్టర్




వినతిపత్రం అందించడానికి కలెక్టర్ కార్యాలయానికి వచ్చాడు. కలెక్టర్ విజయకృష్ణన్ కు వినతిపత్రం అందిస్తూ అక్కడే పడిపోవడంతో వెంటనే అక్కడ ఉన్నవారు అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. కాగా ప్రస్తుతం బాధితుడు కు ప్రాణాపాయ స్థితి తప్పిందని వైద్య చికిత్సలు అందిస్తున్నారని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ఉంది ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని కలెక్టర్ కార్యాలయం నుండి ఒక ప్రకటనలో తెలిపారు.

# భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

**పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు**

పరవాడ,డిసెంబర్ 30, మేజర్ న్యూస్: భూ సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అన్నారు. సోమవారం పరవాడ లో తాసిల్దార్ అంబేద్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.రైతులు,భూ సమస్యలు ఉన్న లబ్ధిదారులు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలో ప్రభుత్వ భూములు, గెడ్డలు, వాగులు, కబ్జాలకు గురి కాకుండా సంరక్షించాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులదే నని అన్నారు. అనంతరం ప్రజల నుండి వినతలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు, ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాస్ ,తహసిల్దార్ అంబేద్కర్, ఎంపీడీవో శ్యాంసుందర్ , టిడిపి సీనియర్ సభ్యులు పైలా సన్యాసిరావు మాస్టారు ,మాజీ జడ్పిటిసి సభ్యులు పైల జగన్నాథరావు, మాజీ ఎంపీపీ మాసరపు అప్పలనాయుడు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు బొద్దపు శ్రీను కాసులు, తానాం సర్పంచ్ కన్నూరు దేవి రమణ, రావాడ గ్రామ సర్పంచ్ మోటూరు సన్యాసి నాయుడు , ముత్యాలంపాలెం గ్రామ సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు , జనసేన



పార్టీ ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లా కార్యదర్శి బుగుడి రామ గోవింద్ , కె ఎన్ఆర్ , పైలా రామచంద్ర రావు, మాజీ సర్పంచ్ చుక్కా రాము నాయుడు, ఉమ్మడి ఎన్ డి ఏ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్ దారులు తమ లైఫ్ సర్టిఫికెట్లను ఆన్లైన్లో సమర్పించాలి

**-జిల్లా ట్రెజరీ అధికారిని బి. ఎల్ సుభాషిని**

అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు అందరూ కూడా 2025 ఫిబ్రవరి 28వ తేదీలోగా తమ లైఫ్ సర్టిఫికెట్లను ఆన్లైన్ ద్వారా సంబంధిత సబ్ ట్రెజరీలకు అందజేయాలని జిల్లా ఖజానా అధికారి బిఎల్ సుభాషిని సోమవారం ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర ప్రభుత్వంలో పనిచేసి పదవీ విరమణ పొందిన మరియు కుటుంబ పెన్షన్ పొందుతున్న ప్రతి లబ్ధిదారులు కూడా తప్పనిసరిగా తమ లైఫ్ సర్టిఫికెట్లను జనవరి ఫిబ్రవరి నెలలో సబ్ ట్రెజరీ కార్యాలయాలకు అందజేయవలసి ఉందని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవన్ ప్రమాన్ ఆన్లైన్ లో లైఫ్ సర్టిఫికెట్లను పెన్షనర్లు అప్లోడ్ చేయవలసి ఉందని అన్నారు. తమ సమీపంలో ఉన్న మీసేవ కేంద్రాల్లో కానీ, ఆన్లైన్ సెంటర్లలో కానీ సంబంధిత సబ్ ట్రెజరీ కార్యాలయంలో కానీ జీవన్ ప్రమాణ్ యాప్ ద్వారా పెన్షనర్ యొక్క ఫోటోను ఆధార్ నెంబర్ను నమోదు చేసి ఆధార్ నెంబర్ లింక్ అయిన ఫోన్ కు వచ్చిన మెసేజ్ ను



నమోదు చేసిన ఎడల జీవన్ ప్రమాణ ధ్రువ పత్రం జారీ చేయబడుతుందని ఈ విషయంలో పెన్షనర్ల అందరూ కూడా తమ లైఫ్ సర్టిఫికెట్లను ఆన్లైన్ ద్వారా తమకు పంపవచ్చని తెలిపారు. పెన్షనర్లకు జీవన్ ప్రమాణ్ ధృపత్రాల జారీకి పెన్షనర్ల సంఘాలు బాధ్యత తీసుకుని నూరు శాతం పూర్తయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని తాము ఇప్పటికే వారిని కోరామని అన్నారు. పెన్షన్ పొందుతున్న ఏ ఒక్కరికైనా ఎటువంటి అనుమానాలు ఉన్న లైట్ సర్టిఫికెట్ల విషయంలో సంబంధిత సబ్ ట్రెజరీ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు ఫిబ్రవరి 28వ తేదీ లోపుగా లైవ్ సర్టిఫికెట్లను అందజేయలేని లేనిచో పెన్షనర్ల యొక్క మార్చి నెలనుండి పెన్షన్ నిలుపుదల చేయబడుతుందని అన్నారు.

## మంగళగిరి జనసేన కార్యాలయంలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే కొణతాల

అనకాపల్లి ప్రతినిధి ,డిసెంబర్ 30 ,మేజర్ న్యూస్: జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు తమ సమస్యలను తెలిపారు. వారి నుంచి అర్జీలను మాజీ మంత్రివర్యులు అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ స్వీకరించారు.

